స్థాపితము 1926 రిజిష్టరీ నెం. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 301 * హైదరాబాదు 17—11—1963 ఆదివారం * 4 పేజీలు 7 నయాపైసలు

10/874

నాటక కళా పరిషత్తు ఉత్సవాలు

హైదరాబాదు, నవంబరు 16

1964 వ సంవత్సరం ఏప్రిల్ రెండవ వారంలో 24 వ ఆంధ్ర నాటకకళా పరిషత్తు ఉత్సవాలు జరుగుతాయి. తమ నాటక రచనలను, ఏకాంకికలను నాటక బృందాలు, రచయితలు పరిషత్తుకు పంపవచ్చు. ఈ సంవత్సరం నాటకం, ఏకాంకికులు రెంటికీ ఉత్తమ రచనలకు నగదు రూపేణా బహుమతు లివ్వబడుతాయి. 1964 జనవరి 15 లోగా రచనలు అందాలి. తదితర సమాచారం ఆంధ్ర నాటక కళా పరిషత్తు (గుడివాడ) కార్యదర్శికి వ్రాసి తెలుసుకోవచ్చు.

పశ్చిమ బెంగాల్‌కు బియ్యం దొంగరవాణా

హైదరాబాదు, నవంబరు 16

నాగార్జున సాగర్ కాలువ నుండి ఒరిస్సా మీదుగా పశ్చిమ బెంగాల్‌కు విపరీతంగా బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నందున, లాభార్జన దృష్ట్యా వర్తకులు విపరీతంగా ధాన్యం నిల్వ ఉంచుకుంటున్నప్పటికీ ప్రభుత్వం చర్యలు తీసుకోనకపోవడం వల్లనూ ధరలు అత్యధికంగా పెరిగిపోయినట్లు ప్రజలు భావిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లా మీదుగా ఇకపై అక్రమ రవాణా జరుగకుండా ప్రభుత్వం సత్వర చర్యలు తీసికొనాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు.

సమస్త దేశాల్తో సమష్టిగా చంద్రగ్రహ యాత్ర

తమ దేశం సదా అనుకూలమేనని రష్యన్ గగన విహారుల వెల్లడి

గోలకొండ పత్రిక ప్రతినిధి

హైదరాబాదు, నవంబరు 16

గగనవిహారిణిగా తాను నిర్వహించవలసిన పాత్రకు తనవివాహం అవరోధం కలిగించలేదని ప్రప్రథమ ప్రపంచ గగన విహారిణి శ్రీమతి వాలెంతీనా తెరష్కోవా నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో చిరునగవులు విరజిమ్ముతూ పల్కింది.

శాంతియుత ప్రయోజనాలకోసం పరిశోధనలు జరపడమే రష్యా ఉద్దేశ్యమనీ, ప్రపంచంలోని సమస్త దేశాలతో సమష్టిగా చంద్రగ్రహ పరిశోధనకు ఘనుకోవడానికి తాముసిద్ధంగాఉన్నామనీ సోవియట్ గగనవహారులు వెలిబుచ్చారు.

గర్వంగల గగనవిహారిణిగా ఉండాలని అభిలషిస్తున్నారా? లేదా సగర్వంగల సతీమణిగా ఉండదల్చారా అని ఒక విలేఖరి ప్రశ్నించగా తెరష్కోవా పైవిధంగా సమాధాన మిచ్చారు.

సోవియట్ యూనియన్‌లో స్త్రీలు ఒకవంక తమపిల్లలను ఇళ్ళనుజాగ్రత్తగా చూసుకుంటూ, మరోవంక పెక్కు వృత్తులుచేపట్టున్నారనీ ఆమెఅన్నారు. తనకు పెక్కుమంది గగనవిహారులైనా స్నేహితులున్నారనీ వారి పెళ్ళిళ్లు కావడమే కాకుండా పిల్లలూ, ఉన్నారనీ, అంతరిక్షయాత్రలకు శిక్షణ పొందడంలో వారిని అవినిరోధించడము లేదనీ అన్నారామే.

చంద్రలోకయాత్రకు సంయుక్తంగా కృషి చేయాలని ప్రెసిడెంట్ కెన్నడీ చేసిన సూచనపై వ్యాఖ్యానించవలసినదిగా కోరగా గగనవిహారులు ఇలా సమాధానమిచ్చారు.

"ప్రెసిడెంట్ కెన్నడీ సూచన ప్రకారం, నారు (అమెరికనులు) మా (రష్యన్) రాకెట్‌లో మాతో పయనించాలని అభిలషిస్తున్నట్టు భావించవచ్చు. అయితే ఈయాత్రకు మొదలువారు (అమెరికనులు) ఒక రాకెటు కలిగిఉండాలి".

చంద్రలోకానికి ప్రప్రథమంగా తాము విజయవంతంగా వెళ్ళిరావాలనీ అమెరికనులు ప్రయత్నిస్తున్నారనీ "వారికి విజయంకేకూరాలని" తాము ఆకాంక్షిస్తున్నాయని గగన విహారులు అన్నారు.

చంద్రలోకయాత్రకు సమష్టి యత్నం

శాంతియుత ప్రయోజనాలను అన్వేషించాలనీ రష్యా ఉద్దేశిస్తున్నదనీ. చంద్రలోకయాత్రకు ప్రపంచంలోని అన్ని దేశాలతో సమష్టి ప్రయత్నం చేయడానికి తాము పూర్తిగా ఇష్టపడుతున్నామనీ గగనవిహారులు వ్యక్తపర్చారు.

రోదసీ యాత్రికులకు సంబంధించినంత వరకు రష్యనులు సాంకేతికంగా శాస్త్రీయముగా అమెరికనులను మించి విజయాలు సాధించినప్పటికీ, అంతరిక్షంలో తామెట్ట బాంబులు వేర్పిల్పలేదనీ, అమెరికన్‌లు మాత్రం ఆపనికి పూనుకున్నారనీ శాంతియుత విధానమే తమ ఉద్దేశ్యమనీ గగనవిహారి నికోలయేవ్ అన్నారు.

సమస్తదేశాల సంయుక్త రోదసి పరిశోధనలు

అంతర్జాతీయ రాజకీయ పరిస్థితిని సడలించడానికి అప్పుడే చర్య గయికొనబడినదనీ ఇటీవల అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒడంబడికపై పందేశాలు సంతకాలు చేశాయనీ తదితర చర్యల మూలాన అన్ని దేశాల సంయుక్త రోదసీ పరిశోధనలకు దారితీయగలదన్న ఆశాభావాన్ని నికోలయేవ్ వ్యక్తపర్చారు.

సోవియట్ గగన విహారులకు భీమా అనవసరం

సోవియట్ గగన విహారులు భీమా చేయించుకున్నారా అన్న ప్రశ్నకు అంతరిక్షయాత్రికుడు బైకోవిస్కీ సమాధానమిస్తూ, ప్రత్యేకంగా భీమా చేయించుకోవలసిన ఆవశ్యకత సోవియట్ గగన విహారులకు లేదనీ అన్నారు.

సోవియట్ సాంకేతిక నిపుణులు ఇంజనీర్లు తయారుచేసిన రోదసీనౌకలు అన్నివిధాల పారిమాణిక మయినవనీ, వాటి విషయమై తమకేమాత్రం సంశయంలేదనీ బైకోవిస్కీ వెలిబుచ్చారు.

పిల్లైనంతవరలో భూమికి దిగి రావాలనీ తాముఅభిలషించుకున్నారా అన్న మరోప్రశ్నకు ఆ వాదిస్తూ, వాస్తవానికి పిల్లైనంత ఎక్కువకాలములో రోదసీలో ఉండాలనే తాము అనుకున్నామనీ, రోదసీలో వలెంతీనా ఉండడానికి నిర్దేశించబడిన సమయం మూడురోజులు పెంచడమే తన ప్రకటనకు సాక్ష్యమని ఆయనఅన్నారు.

అంతకుముందు ఇండియాలోని సోవియట్ రాయబారి గగనవిహారులను పత్రికావిలేఖరులకు పరిచయంచేశారు. ఆంధ్రప్రదేశ్ సమాచారశాఖ డైరెక్టరు శ్రీ నరేంద్రలూథర్ రోదసీవిహారులకు స్వాగతం చెప్పారు.

విమానాశ్రయంలో సాదర పూర్వక స్వాగతం

రష్యన్ రోదసీ దంపతులు వాలెంతీనా తెరెష్కోవా, మేజర్ అండ్రియన్ నికోలయెవ్ మరో గగన విహారి పవేరి బైకోవిస్కీకు నేడిక్కడ బేగంపేట విమానాశ్రయంలో సాదర పూర్వకంగా స్వాగత మీయబడినది.

ఇల్యూషన్ 18 వ ప్రత్యేక విమానంలో ఈ గగన విహారులు మధ్యాహ్నం నుండి నేడిక్కడికి నిర్ణీత సమయానికి వచ్చారు. బేగంపేట విమానాశ్రయానికి ఉదయం తొమ్మిది గంటలనుండే ప్రజలు రాసాగారు. విమానాశ్రయం భవనానికి సరిగా, అభిముఖంగా ఆ విమానం ఆగినది.

గంటకు పూర్వం నుండి ఆతురతతో నిరీక్షిస్తూండిన జన సమూహాన్ని విమానపు కిటికీ గుండా బైకోవిస్కీ తిలకించి అభినందన చేసారు. గగన విహారుల వెంట విమానంలో వస్తున్న రష్మన్ పక్షిశాల విలేఖరులు, ఫోటోగ్రాఫర్లు దిగిన తర్వాత, శ్రీమతి వాలెంతీనా, అండ్రియన్ నికోలయెవ్, కర్నల్ బైకోవిస్కీ, రష్యన్ రాయబారి బెండిక్టోవ్ విమానం ద్వారం వద్ద కన్పించారు. శ్రీమతి తెరెష్కోవా నవ్వుతూ చేతులు ఊపుతూ దిగి జన సమూహములో కలిసి పోయినది. ఆ వెంటనే యానిఫారంలో ఉన్న బైకోవిస్కీ, నికోలయెవ్ దిగారు.

బేగంపేట విమానాశ్రయంలో నేటిఉదయం సోవియట్ గగనవిహారులు వాలెంతీనా తెరిష్కోవా, నికోలయేవ్ (ఎడమనుండి మూడవవ్యక్తి; ప్రప్రథమ ప్రపంచ గగనవిహారిణి), మేజర్ అండ్రియన్ నికోలయేవ్; పవేరి బైకోవిస్కీకి రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు స్వాగత మిచ్చినప్పటి దృశ్యం.

ప్రప్రథమంగా ఈ గగన విహారులను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు పూలమాలలాలంకృతుల్ని చేశారు,

మేయరు బనారసిలాల్ గుప్తా, పెక్కు సంస్థలు పూలమాలలు వేశారు విమానాశ్రయానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. పి. పాయ్, నరేంద్రలూథరు, మద్దూరు మొహియొద్దీన్, డా॥ ఎస్. యస్. బైసూర్య, కాట్రగడ్డ రాజగోపాలరావు, డా॥ రాజీ బహద్దరు గౌడ్, శ్రీమతి ఆరుట్ల కమలాదేవి, మరికొందరు కమ్యూనిస్టు కార్యకర్తలు సినీనటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, నిత్య నిర్మాత దుక్కిపాటి మధుసూదన్‌రావు, విచ్చేశారు. ఈ గగన విహారులకు స్వాగతం చెప్పడానికి నగరంలోని పలువురు రష్యనులు కూడా విమానాశ్రయానికి విచ్చేశారు. శ్రీమతి వాలెంతీనాకు పూలమాలలు వేశారు. రష్యన్ భాషలో తెరెష్కోవగారు ముచ్చటించారు కూడా.

విమానాశ్రయంనుండి ఆరుమైళ్ళ దూరంలోగల లేక్‌వ్యూగెస్టు హౌసుకు వెళ్ళారు.

దారి పొడవునా అక్కడక్కడ ప్రజలు నిల్చుని గగన విహారులను సందర్శించారు. మహాబూబ్ కాలేజీ వద్ద విద్యార్థులు బారులు తీర్చి వారికి స్వాగతం చెప్పారు.

పార్లమెంటు అయిదువారాల శీతకాల సమావేశం

చర్చకు రానున్న బిల్లు ఆర్థికాంశాలు

న్యూఢిల్లీ, నవంబరు 16

సోమవారంనాడు ప్రారంభమయ్యే పార్లమెంటు ఐదు వారాల శీతకాల సమావేశములో రాజకీయాలకన్నా ఆర్థిక అంశాలకు ప్రాధాన్యం లభించగలదని తలచబడుతున్నది.

పార్లమెంటు సమావేశం తొలి నాడు ప్రతిపక్షాల సభ్యులు. కాశ్మీరు యుద్ధవిరమణ శ్రేణివద్ద ఇటీవల పరిణామాలు చాన్కాటి వివాదం బేతార్ డామ్ సడఘటన భారత దేశములో పాకిస్తాన్ గూఢచారి చర్యల చర్చకు తేవడానికి ప్రయత్నిస్తున్నారు.

ప్రధానిజవహర్లాల్ నేరు సాయంత్రం కాంగ్రెసు పార్లమెంటరీ సమావేశంలో ప్రసంగిస్తారు. అందు మూడవ పంచవర్ష ప్రణాళిక ప్రగతిని సమీక్షింపవచ్చును. పార్లమెంటులో ఈ తడవ బంగారు కంట్రోలు నిబంధనలు, కరెన్సీ నోటు, బ్యాంకులు, ఇన్‌కమ్‌పన్ను, మున్నగు ఆర్థిక అంశాలకు సంబంధించిన బిల్లులు చర్చకు వస్తాయి.

ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి జాతీయ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుచేయడానికి తాము తీసుకొనబోయే చర్యల వివరింపగలరని తలచబడుతున్నది.

లోకసభలో తొలినాడు ఆర్థికమంత్రి వర్తమాన ఆర్థికసంవత్సరానికై సప్లిమెంటరీ డిమాండ్లు ప్రతిపాదిస్తారు. పబ్లిక్ రంగంలోని సంస్థలకే పార్లమెంటరీ కమిటి నిర్మాణానికి సంబంధించిన అధికార ప్రతిపాదనగూడా పరిశీలనకు వస్తుంది. ప్రస్తుతం సెలక్టుకమిటి ముందుగల రాజ్యాంగపు 17 వ సవరణబిల్లు సమావేశంలో చర్చకురాగలదు. ఈ బిల్లుపై నివేదికను అందజేయడానికి సెలక్టుకమిటికి మరికొంతగడువు ఇవ్వబడుతుంది.

రాజ్యసభ ఈసమావేశంలో తొలుత దిగువసభ ఆమోదించినబిల్లుల శరీరీలను పూర్తి చేయగలదు.

గగనయాత్రలుకూడా మహిళలుచేపట్టగల రని శ్రీమతి వాలెంతీనా ఉద్ఘాటన

సమీప్య భవిష్యత్తులో సంపూర్ణ నిరాయుధీకరణ సాధింప బడగలదని గగనవిహారుల ఆశాభావం

హైదరాబాదు, నవంబరు 16

అణ్వస్త్ర పరీక్షలు పూర్తిగా నిషేధింపబడి, సమీప్య భవిష్యత్తులో సంపూర్ణ నిరాయుధీకరణ సాధించబడుతుందని సోవియట్ గగన విహారి మేజరు అండ్రియన్ నికోలయెవ్ నేడిక్కడ బహిర్మండమైన బహిరంగ సభలో తమ ఆశాభావాన్ని అభివ్యక్తపర్చారు. విశ్వశాంతి సాధనకు ఇండియా చేస్తున్న ప్రయత్నాలను ఆయన బలపర్చారు.

శ్రీమతి తెరెష్కోవ, బైకోవిస్కీ కూడా ఈ సభకు హాజరైనారు.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాం కాలేజీ గ్రౌండ్సులో సాయంత్రం రోదసీ యాత్రికుల గౌరవార్థం పౌరసన్మాన సభ ఏర్పాటు చేసినది. వేలాది మంది ఈ సభకు విచ్చేశారు.

వేదికపై ముఖ్యమంత్రి సంజీవరెడ్డి రష్యా రాయబారి శ్రీ బెడిక్టోవ్, శ్రీమతి బెండిక్టోవ్ మంత్రులు శ్రీ అలపాటి వెంకటరామయ్య, వి. వి. గురుమూర్తి, డిప్యూటిమేయర్ శ్రీ కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ యం. పి. పాయ్, మరియు ఉన్నతాధికారులు ఆసీనులయ్యారు.

మాస్కోలో ఇటీవలసంతకాలు జరిగిన పాక్షిక నిషేధం ఒడంబడిక పెక్కు ఇతర అపరిష్కృత సమస్యల పరిష్కారానికి దారితీయగలదనీ, తద్వారా నిరాయుధీకరణ బస్సందడపై సంతకాలు జరుగగలదనీ, అంతరిక్షంలో రష్యా, అమెరికా, మరియు భారత గగనవిహారులు సంయుక్తంగా పయనించే సమయంరాగలదన్న ఆశాభావాన్ని సోవియట్ గగనవిహారి నికోలయేవ్ వ్యక్తపర్చారు.

సోవియట్ యూనియన్ ప్రతిపాదించిన పాక్షిక నిషేధ ఒడంబడిక అత్యంత ప్రధానమైన చర్యఅనీ, ఇంతవరకు దాదాపు వందదేశాలు దానిపై సంతకాలు చేశాయని, మిగతాదేశాలు కూడా దానిపై సంతకాలు చేయగలవని నికోలయేవ్ ఆశాభావం ప్రకటించారు.

అద్భుతమైన మీ దేశంలో మేము చేస్తున్న పర్యటనవల్ల మన స్నేహసంబంధాలు పటిష్టం కాగలవని మేము దృఢంగా అభిప్రాయ పడుతున్నాం" అన్నారాయన.

ఇండియామీదుగా కొద్దినిమిషాల పాటు సోవియట్ గగనవిహారులు పెక్కుమార్లు వెళ్ళారనీ, అందమైన, అద్భుతమైన దేశంగా కనిపించినదనీ, ఇక ఇప్పుడు తాము ఈ దేశంలో పర్యటిస్తూచూడగా అంతకన్న చాలా రెట్లు అందంగా, అద్భుతంగా ఉన్నదనీ బైకోవిస్కీ అన్నారు.

సోవియట్ యూనియన్‌లో స్త్రీకి సమాజంలో, సమాన హక్కులున్నాయనీ, పెక్కుమంది స్త్రీలు ఇంజనీర్లుగా సాంకేతిక నిపుణులుగా, శాస్త్రజ్ఞులు గా ఉన్నారనీ, శాస్త్ర, రోదసీ విజ్ఞాన శాస్త్రం వంటి కొత్త రంగాలలో అనేకమంది స్త్రీలు పనిచేస్తున్నారనీ ఆమె అన్నారు.

మేయర్ శ్రీ బనారసీలాల్ గుప్తా గగనవిహారులకు సన్మాన పత్రం సమర్పించారు.

భూమిపైనే కాకుండా సాహసోపేతమయిన రోదసీ యాత్రల నుకూడా మహిళలు నిర్వహించగలరన్న భావం తన గగన విహారానంతరం స్థిరపడినదనీ ప్రప్రథమ గగన విహారిణి వాలెంతీనాతెరష్కోవాలన్నారు.

ప్రాంతీయ సైన్యం, సహాయ వైమానికదళాలఅమోఘ సేవ

రక్షణమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ ప్రశంస

న్యూఢిల్లీ, నవంబరు 16

"గత సంవత్సరము చైనా నీతి నియమాలకు స్వస్తి చెప్పి ద్రోహబుద్ధితో, అకారణముగా మనదేశముపై దండెత్తినప్పుడు ప్రాంతీయ సైన్యములో మూడింట రెండు వంతులను సాయుధ దళాలకు తోడ్పడేందుకు నియోగించారు. పౌరసైన్యము ఒక మహత్తరమైన పరీక్షకు గురి అయింది. ఇదే తొలి పరీక్షకూడాను. ఆసందర్భముగా పౌరసైనిక బలాలు ఆమోఘమైన సేవచేశాయి. వాటి కృషి అత్యంత ప్రశంసనీయం" అని రక్షణమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ ప్రాంతీయ సైన్యము, సహాయ వైమానిక దళాల 14వ వార్షికోత్సవ సందర్భంగా ఆకాశవాణిద్వారా ప్రసంగిస్తూ అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ఈ పౌర సైనికదళాలు తమ విధులను నిర్వహించిన తీరు భారతప్రజలకు గర్వకారణమయింది. ద్వితీయ రక్షణ శ్రేణి అన్న పేరును ఇవి సార్థకం చేసుకున్నాయి.

ప్రాంతీయ సైన్యములోనూ, సహాయ వైమానిక దళములోనూ చేరదలిచిన అన్నివర్గాలకు చెందిన ప్రజలకూ నేను విజ్ఞప్తి చేస్తున్నాను అధిక సంఖ్యలో ప్రజలు ఈ దళాలలో చేరడానికి ముందుకు వస్తారనీ. యీ పౌర సైనిక దళాలు క్రమేణా వృద్ధి చెందుతూ బలాన్ని పుంజుకు టాయనీ అనడములో నాకెట్టి సందేహంలేదు.

ఈ దళాలలో చేరడానికి సుముఖత చూపినంత మాత్రాన చాలదు. ప్రభుత్వ రంగములోనేమి, ప్రైవేటు రంగంలోనేమి సంస్థల యజమానులు తమ సిబ్బందిని యీ దళాలలో చేరేందుకు తగు ప్రోత్సాహమివ్వాలి. వారి ఉద్యోగానికి భద్రతనిచ్చాలని వారికి ఇవ్వాలి. పౌరశాఖలో ఉద్యోగపు తీరానికీ, సైనికదళంలో ఉద్యోగపు తీరానికీ వేడాపుతేడా, ఆ వేడాయెత్తాన్ని సిబ్బందికివ్వడానికి యజమానులు అంగీకరించాలి. ప్రభుత్వం యీ సూత్రాన్ని పాటిస్తూ, సైనిక దళంలో చేరిన పౌరశాఖల సిబ్బందికి ఆర్థికంగా నష్టం కలగకుండా చూస్తోంది. కొన్ని వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు కూడా యీసూత్రాన్ని పాటించి అమలు జరుపుతున్నాయి.

కాని, యీ సూత్రాన్ని అమలు జరపకుండావున్న సంస్థలుకూడాచాలా వున్నాయి. ఇందువల్ల యజమానులకు ఆర్థికంగా కొంతనష్టం కలిగినా, తోటి ప్రజలకోసం, దేశంకోసం పాటుపడ్డం చేయడానికి సిద్ధపడిన తమ ఉద్యోగులకు కనీసం, యీ హామీనైనా యివ్వడం వారి విధి.

పౌరసైనిక దళంలో ప్రజల శక్తిధాసక్తులను పెంపొందించేందుకు బ్యాయి,మద్రాసు,ఢిల్లీనగరాలలోనూ పంజాబులోనూ పురప్రముఖులుకొంత మంది సహాయ పౌరసైనిక దళాల సంక్షేమ సంఘాలను ఏర్పరచడము హర్షణీయం. పౌర సైనిక దళాన్ని ప్రోత్సహించేదుకు దేశప్రజలు తీసుకోదగు మరో సంచి చర్యయిది.

మనరక్షణ వ్యవస్థలో ప్రాంతీయ సైన్యానికి సహాయ వైమానిక దళానికీగణనీయమైన ప్రాధాన్యము ఉంది అని రెండూ రెండు ముఖ్యమైన అంగాలు, ఈ పౌర సైనిక బలాలు దిన దినాభివృద్ధి చెందుతూ, అవి ఇదివరకే సాధించిన సత్ఫలితాలను కాలక్రమేణా మరింత పటిష్ట పరుస్తూ మెరుగుపరిచేందుకోగలవని నా ఆశ."

.....

నిలిపివేయాలని సభ్య రాజ్యాలకు జనరల్ అసెంబ్లీ అభ్యర్థన

న్యూయార్క్, నవం 16

దక్షిణ ఆఫ్రికాకు స్వాతంత్ర్యాన్ని నూ్యంచేలా ఒత్తిడి తేయడానికై దక్షిణాఫ్రికాకు పెట్రోల్ ను ఇతర నౌకల సరఫరాను బంద్ చేయాలనిరష్యన్ అసెంబ్లీ అన్ని సభ్య రాజ్యాలకు ఇరింది.

దక్షిణాఫ్రికా సహకారాన్ని నెరపనందుకు జనరల్ అసెంబ్లీ దక్షిణాఫ్రికాను ఖండించింది.

వాలెంతీనా భావిపథకాలు

నేను కాలికగాపున్న రోజులో ఎడి నుండి తిరిగివచ్చి యింటి సమ్మంలో నిలబడి "ఇదిగో ఇంటికొచ్చాను" అనే దానిని. పొరుగునున్న పట్టణానికెళ్ళి పారాచూట్ మీంచి దూకి పోటీలలో పాల్గొని యింటికి తిరిగి వచ్చినప్పుడు కూడా అలాగే అనే దానిని. నేను రోదసీయానం చేసి భూమికి తిరిగి వచ్చినప్పుడు కూడా అలాగే అన్నాను.

"ఇల్లు" అనే పదానికి మనం వేరు వేరు అర్థాలు చెప్పుకుంటాము. సత్సంగడిచేకొద్దీ దాని అర్థం మరి విస్తృతమవుతుంది. అవును, మన భూమండలాన్ని సమస్త మానవ జాతికి ఇల్లు అని ఎందుకన గూడదు? ముఖ్యంగా రోదసీ యాత్రికులు అలా అనడానికి యితరులకంటే ఎక్కువగానే హక్కుపుంది. భూమిని అభిమాన్యమైన ఒక గ్రహంగా మేము దర్శించాము. అది మరీ అంత పెద్దది గాదు, దాని చుట్టూ గుమికూడి ఉన్నదరలో తిరిగి రావచ్చును మరి.

రోదసీయానం చేస్తున్నప్పుడు నాకు ఆలోచించడానికి వ్యవధి లేకపోయింది. అయినప్పటికీ "యుద్ధం" అనే మాట నా మనసులోకి చాల సార్లు వచ్చింది. అందుకుగా నీలంగా వున్నమన భూగోళాన్ని అణు యుద్ధంలో దిగిచడంకంటే పెద్ద నేరం వేరొకటి వుండబోదని నేనను కున్నాను.

నిరాయుధీకరణ సమస్య పరిష్కారమైనట్లయితే అనేక దేశాలనుండి నా వంటి యువతులు యింకా పైకి ఇతర గ్రహాలకు, నక్షత్రాలకు వెళ్ళగలుగుతారు. అన్నివిధాలా స్త్రీలు, పురుషులతో సమానులని నా రోదసీయానం నిరూపించింది గదా. మేము "అబలల" మని యిప్పుడెవరనగలరు?.

అయినప్పటికీ నేను మహిళనే. నేను నా విద్యా యోగ్యతలను వెంబడించుకోవాలను కుంటున్నాను. ఇది మా దేశంలో కష్టమేమీ కాదు. రోదసీ యాత్రికుల పట్టికలో నాతో పాటు పన్నిండుమంది మా అమ్మకు నచ్చ చెబుతాను.

నేను నా జీవితమంతా ఒంటరిగా వుండాలని ఎప్పుడూ అనుకోలేదు. నేను పెళ్ళి చేసుకుని సుఖంగా వుండాలనే ఎన్నడూ కోరుకునే దానిని.

అయితే రోదసీ యాత్రలు మానుకునే వుద్దేశం మాత్రం నాకు లేదు. రోదసీ పరిశోధనలకు నా జీవితాన్ని అంకితం చేయాలని నేను నిశ్చయించుకున్నాను. కుటుంబాలతోవున్న నా మిత్రులు సుదూర గ్రహాలకు ప్రయాణము చేయడానికిదీటుగా సన్నాహమవుతూవుండడం చూస్తేనాకెంతోఉత్సాహంకలుగుతూంది. నేనువారికెన్నడూ వెనకబడను.

ఫ్యాక్టరీలు దేశ భవిష్యత్తుకు జవజీవాలు: నెహ్రూ

బొగ్గుగనుల యంత్రాల కర్మాగారానికి ప్రారంభోత్సవం

దుర్గాపూర్, నవం 16

బొగ్గుగనుల పరిశీలనకు ఉపకరించు వివిధ యంత్రాల తయారుచేసే రూ. 55 కోట్ల ఫ్యాక్టరీని ప్రధాని నెహ్రూ నేడు లాంఛనంగా తెరచారు.

ప్రధాని నెహ్రూ ఎలక్ట్రిక్ బటన్ నొక్కగానే ఫ్యాక్టరీగేట్లు తెరవబడినవి. ఇందులో బొగ్గునూతవ్వే యంత్రాలు చేరవేసేయంత్రాలు, బ్యాటరీ మరియు ఇతరరకాల రైలింజన్‌లు రు. 25 కోట్ల విలువకలవి సాలీనా తయారుకాగలవు,

రాష్ట్రపతి ఇక్కడికి వచ్చిన ప్రధాని దాదాపు ఒకగంటసేపు ఈ ఫ్యాక్టరీలో వివిధ వర్క్‌షాపులు చూశారు. సోవియట్ సహాయంతో ఈ కర్మాగారం ఏలకొల్పబడింది.

పారిశ్రామికీకరణ సాధనాయత్నములో ఈ ఫ్యాక్టరీలు ప్రధానమైన ప్రాముఖ్యంపొందుతాయనీ నెహ్రూ అన్నారు. భారతదేశ భవిష్యత్తుపట్ల తమకుగల విశ్వాసానికి ఈ ఫాక్టరీలు జవజీవాలు కలిగిస్తాయని ప్రధాని అన్నారు.

అగణనాతన పద్ధతులద్వారా పారిశ్రామిక, వ్యాపసాయికరంగాల్లో అధికోత్పత్తి సాధించడంవల్లనే మన ఆశయము సిద్ధిస్తుందన్నారు.

ఇండియా శీఘ్రగతిన అభివృద్ధి చెందకపోతే అది బలహీనమై, దారిద్రమైన దేశంగా ఉండిపోతుందన్నారు.

.....

రు. 12 వేల విలువగల విదేశీ బంగారం జప్తు

విజయవాడ, నవం 16

12 వేల రూపాయల విలువచేసే 1166 గ్రాముల విదేశీ బంగారాన్ని విజయవాడ రైల్వేస్టేషన్‌లో స్థానిక మార్వాడివద్ద పోలీసులు జప్తుచేశారు.

యు.పి. వ్యవహారాల పట్ల పార్లమెంటరీ బోర్డు స్పష్టీకరణ

న్యూఢిల్లీ, నవం 16

కేంద్ర కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు గతరాత్రి సమావేశమై రాష్ట్ర కాంగ్రెసు వ్యవహారాల్లో తన నిర్ణయాల్ని కచ్చితంగా అమలుపరచడానికే నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

తమకు తెలియకుండా యు.పి.లో పార్లమెంటరీ కార్యదర్శుల్ని వేసుకోడంపట్ల మంత్రుల్ని మార్చడంపట్ల పార్లమెంటరీబోర్డుచర్చించిరాష్ట్రాల్లో మంత్రులసంఖ్య29మందికిమించరాదన్న నిర్ణయం యు.పి.కి వర్తించాలని స్పష్టముగా అభిప్రాయపడినట్లు కూడా తెలుస్తున్నది.

పంజాబులో 16 గురు కాంగ్రెసు ఎం.ఎల్.ఏల రాజీనామాల విషయం కూడా చర్చిబడిందిగాని నిర్ణయాలు తెలియరాలేదు.

ఈవేళ కాంగ్రెసు అవినీతి విచారణ ఉపసంఘంకూడా సమావేశమైపంజాబ్ ముఖ్యమంత్రిపై ఆరోపణలను పరిశీలించింది. దాస్ కమిషన్‌కు నివేదించబడని ఆరోపణలను ఈ ఉపసంఘం విచారిస్తుందట.

డిసెంబరులో నగరానికి శ్రీమతి ఇందిర రాక

హైదరాబాద్, నవం 16

డిసెంబర్ నెలవారంలో శ్రీమతి ఇందిరాగాంధి రాష్ట్రానికి రానున్నారు. మూడు రోజులపాటు రాష్ట్రంలో ఉంటారు. విశాఖపట్నం, విజయవాడ హైదరాబాద్ సందర్శిస్తారు.

మా అభిమానులందరికి నీజన్ శుభాభినందనలు.

వివాహములకు, పండుగలకు, నిత్యావసరములకు తగిన చీరెలు, బ్లవుజ్ పీసులు, ఇతర దుస్తులకు ప్రముఖ కేంద్రాన్ని స్థాపక ముంచుకోండి.

నీలకంఠం బాలకిష్టయ్య

బట్టల దుకాణం. ఫోన్ 4330.

A. A. బిన్నికి అధికారం పొందిన డీలర్లు.

ఉదయం దేవడి ఫిల్మ్
17-11-63 ఆదివారం
డా॥ 10-00 గం॥ వేలం

ఫ్యాన్సీ, గ్రాకరీ, వంటలాది వివిధ వైజులలోగల వైనా ప్లేట్లు, కవాళ్లనోగలాడిషెస్, ప్లాస్టిక్ డిషెస్ రజనులలోలేది గల కప్పులు, సాసర్లు, చాకులు, చంచాలు, పూలజాడీలు, పెద్ద సైజుల సర్వింగ్ బౌల్స్, రజనులలేది గల ప్లాస్టిక్ మడతకుర్చీలు, మూసివేయబడిన రెడీ యొక్క అనేక వస్తువులు, కరంగుంగ్ టేబుల్ పుడ్ గూలాములు, వాష్లములు, కిటికీలు, కరుగేటెడ్ జింకుషీట్లు. ఇనుప కమ్మీలు, గడ్డలు, నిర్మాణపు వస్తువులు గలవు, నవంబర్ 16 శనివారం తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్
ఆక్షనీర్స్
ఫోన్: 44111

IT FLOWS AS YOUR THOUGHTS FLOW.
INKOL
Statesman
EASY FLOW FOUNTAIN PEN INK
Sponsored by Ind. & Com. Govt. of A. P.

శ్రీకృష్ణసాయి ఫిల్మ్స్
పంచిన ప్రేమ
గీత: యర్రాబత్తిన్నారావు :: పద్మశ్రీ: కృష్ణమ్ పుంజ.

కమల్ అంజతా
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.

6 వ సంయుక్త వారం
చిత్ర విచిత్ర సన్నివేశాలు
పమ్మోహనకర నృత్యాలుగల
వినోద చిత్రం
విశాల్ ప్రొడక్షన్స్:
గురువును మించిన శిష్యుడు

నిర్మాత, దర్శకుడు:
బి. విఠలాచార్య.
తా: కృష్ణకుమారి, కాంతారావు, రాజనాల, రాజశ్రీ
అశోక్ రాజేశ్వర్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30
2వ వారం లక్ష్మి- వరంగల్.
—పూర్ణా విడుదల.

శోభకృత్ నామ సం॥ మార్గశిర శు॥ పౌర్ణమి ప 2-57 అనూ సా 10-29 తె వ 4-47 మొదలు
(శాలివాహన శకము: 26-8-1885)
17-11-1968 ఆది వారము
శోభకృత్ నామ సం॥ మార్గశిర శు॥ విదియ సా 5-32 జ్యేష్ఠ సా 1-28 ఉ శే వ 6-35 వరకు
(శాలివాహన శకము 27-8-1885)
18-11-1968 సోమ వారము

"వానికి మూఢాభిమానములలో నిలువని యోజనంబులుంగలవు తమోధీనతను రజఃపరత న్నానవలయుఁ గాక సత్త్వనైష్ఠిక మతియై."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక
ఫోన్ నెం. 35280
17 నవంబరు 1968
ఆది వారము

పాకిస్తాన్ గూఢచారులు

—(o)—

రెండు రోజుల క్రిందట పాకిస్తాన్ దౌత్య కార్యాలయపు ఉద్యోగుల గూఢచారి చర్యల కుట్రవొకటి మరొకసారి ప్రపంచానికి వెల్లడియైనది. ఢిల్లీలోని పాకిస్తాన్ రాయబారి కార్యాలయపు ఉద్యోగులకు గూఢచారి చర్యలు తప్పితే మరొకపని ఉన్నట్టులేదు. పాకిస్తాన్ రాయబారి కార్యాలయపు ఉద్యోగులు విచ్చలవిడిగా కొనసాగించుచున్న గూఢచారి చర్యలకు మన దేశములోని కొందరు గూడ సహకరించడము మరింత విచారకరమయిన విషయము; కేవలము విచారకరమయిన విషయమే కాదు; సిగ్గుపడవలసిన సంగతి. ఢిల్లీలోని ఒక కేంద్ర మంత్రాంగశాఖలో పనిచేయుచున్న భట్టాచారి అనే పేరుగల ఒక వ్యక్తిని పాకిస్తాన్ దౌత్య కార్యాలయము వారి గూఢచారి చర్యలకు సహాయపడుచున్నాడనే నేరము మీద రెండురోజుల క్రిందట పోలీసులు అరెస్టు చేసినారు. పాకిస్తాన్ దౌత్య కార్యాలయములో రెండవ కార్యదర్శి హోదాలో నున్న ఒక వ్యక్తి, మరిద్దరు పాకిస్తాన్ దౌత్యకార్యాలయపుఉద్యోగులతో భట్టాచారి రహస్యమైన సంబంధములు ఉంచుకొని గూఢచారి చర్యలు జరుపుచున్నాడని పోలీసుల అనుమానము; పోలీసుల అనుమానము నిజమైనది. భట్టాచారి పై నుదహరించిన పాకిస్తాన్ రాయబారి కార్యాలయపు ఉద్యోగులతో సంబంధము పెట్టుకొన్నట్లు, గూఢచారి చర్యలు జరుపుచున్నట్టు అంగీకరించినాడు.

మన దేశములో మనదేశానికి వ్యతిరేకముగా గూఢచారి చర్యలు జరుపుచున్నందున నిరసనగా పాకిస్తాన్ రాయబారి కార్యాలయపు ముగ్గురు ఉద్యోగులను, రెండవ కార్యదర్శితో సహా, వారి స్వదేశానికి వెళ్ళిపోవలసినదిగా భారతప్రభుత్వము ఆదేశించినది; పాకిస్తాన్ రాయబారి కార్యాలయపు ముగ్గురు ఉద్యోగులు స్వదేశానికి బయలుదేరినారు. పాకిస్తాన్ రాయబారి కార్యాలయానికి గూఢచారి చర్యలు, విచ్ఛిన్నకర కార్యకలాపాలు కొత్తవి కావు. రెండు రోజుల క్రిందటి వంటిదే ఒక గూఢచారికుట్ర ఇంతకుముందు సెప్టెంబరులో బట్టబయలు కావించబడినది; సెప్టెంబరు కుట్రలో పాకిస్తాన్ రాయబారి కార్యాలయపు వైమానిక ఉద్యోగులు, భారత దళా వైమానిక దళానికి చెందిన ఉద్యోగి ప్రముఖ పాత్ర వహించినట్లు వెల్లడియైనది. ఈ రెండు మాసాల కాలములో పాకిస్తాన్ రాయబార కార్యాలయము వారు జరుపుచున్న రెండు కుట్రలు బహిర్గతమైనవి; భగ్నమైనవి గూడ. రెండు కుట్రలతోను భారతీయ వ్యక్తులు సంబంధము కలిగిఉన్న సంగతిని మనము మరచిపోరాదు.

మన దేశచరిత్రను పరిశీలించినచో మన దేశీయుల కుట్రల వలననే, మనదేశీయుల విద్రోహచర్యల వలననే మనకు పతనము సంభవించిన సంఘటనలు కనుపించగలవు; తిరిగి అదే చరిత్ర పునరావృతమగుచున్న దాయను అనుమానము కలుగుచున్నది. పృథ్వీరాజును పరిమార్చడానికి జయచంద్రుడు విదేశీయులతో కలిసి జరిపిన దుష్టచర్యలను మనము మరచిపోలేదు; తిరిగి మన కన్నుల యెదుట రోజుకొక జయచంద్రుడు కనుపించుచున్నాడు. వ్యక్తులరూపములోనే గాక వ్యవస్థితమైన పార్టీల స్వరూపాన గూడ "జయచంద్రుడు" మన దేశ రాజకీయ రంగమున స్వైరవిహారము జరుపుచున్నాడు; యిది మరింత ప్రమాదకరమైన సంగతి. దేశ ద్రోహకర చర్యల వలన మన దేశ స్వాతంత్ర్యానికి, రాజకీయ, ఆర్థిక, సామాజికమైన ప్రగతి పరిణామాలకు విఘాతము కలుగగలదు. అందువలన భారతప్రభుత్వము అత్యంతమైన, అనవరతమైన జాగరూకతను వహించి విదేశీ రాయబార కార్యాలయాలు, విదేశీఏజంట్లు, దేశాభిమానములేని వ్యక్తులు, పక్షాలు జరుపుచున్న గూఢచారి విద్రోహక కార్యకలాపాలను తుద ముట్టించడానికి పటిష్టమైన చర్యలను తీసుకొనవలసి యుండును.

భువనగిరిలో ఎవరికీ చెందని శిశువు

భువనగిరి, నవం 16

రాకాకి నాడ గుడిసెల సమీపమున రాత్రిసమయమందు వసవించి, కంచెలోళ్ళ మధ్య శిశువును వదలివేసి ఎవరో వెళ్ళిపోయినారు. సమీపంలోయున్న వారలు ఉదయమున కాలకృత్యములు తీర్చుకొనుటకై వెళ్ళిన సమయమున రాళ్ళ మధ్య నుండి శిశు రోదన వినిపించగా, వెంటనే ఆ ధ్వని విని వెళ్ళి చూడగా శిశువు కనబడినది అట్టి విషయము అందరికీ తెలిసినది. శిశువు తలపై గాయములుండుటవల్ల ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్సజరిపి అట్టిఆడశిశువును హరిజన స్త్రీకి సాదుకొనుటకై పోలీసువారు యిచ్చిరి. యిట్టి కేసు విషయములో పోలీసు వారు ఆచోకీ తీయుటకు తగుశ్రద్ధ వహించుచున్నట్లు తెలుస్తున్నది.

నిజాంపూర్ గ్రామంలో రేడియో గోష్ఠి సభ్యుల ఎన్నిక

నిజాంపురం, నవం 14

నిజాంపూర్ గ్రామంలో ఈ మధ్య రేడియో గోష్ఠి సభ్యులు మరియు చైర్మన్ యెన్నికలు శ్రీ పెంటల్ రేడియోఅసిస్టెంట్ యింజనీర్ మరియు ఎస్. ఇ. ఓ. పర్యవేక్షణలో జరిగినవి.

చైర్మన్‌గా శ్రీ బి. వెంట్రాములు ఉ॥ చైర్మన్‌గా శ్రీ పి. నారాయణ రెడ్డి కన్వీనర్ గా శ్రీ ఎ. రాములు ఉ॥ కన్వీనర్‌గా ఎ. రామకిష్టయ్య ఎన్నికయినారు.

సభ్యులు: (1) శ్రీ రామకృష్ణారెడ్డి (2) శ్రీ శేషాచారి సర్పంచ్ (3) శ్రీ నింగయ్య.

ఈ గ్రామములో జిల్లా పరిషత్ పాఠశాలలో తేది 2-11-63 నాడు గ్రామ సర్పంచ్ శ్రీ శేషాచారిగారు మధ్యాహ్న భోజన పథకాన్ని వంద మంది పిల్లలకై ప్రారంభముచేసినారు.

నిత్యఅవసరములకు ఏలోటూ లేనినాడే స్వాతంత్ర్య ఫలితాల అనుభవించడం

కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్ఘాటన

రాజపేట, నవంబరు 16

సమధ్య ఇక్కడ అఖిలభారత సహకార ఉత్పత్తి దారుల దినోత్సవమునకు అధ్యక్షత వహించుతూ శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ సహకార సిద్ధాంతాలను ప్రజలకు తెలియజేయాలని అప్పుడే ఈ ఉద్యమాన్ని నిజాయతి చిత్తశుద్ధిగల ప్రజలు బలపరచగలరని కేంద్రసహకార హైదరాబాదుబ్యాంకు అధ్యక్షులు శ్రీ కొండా లక్ష్మణ్ పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరపడి బాగుపడడానికి సహకారోద్యమము ఏకైక మార్గమని, సహకారోద్యమము జాతీయ సమైక్యతను సాధించడానికి సహాయపడుతుందని. ఏ వృత్తివారు ఆ వృత్తుల ద్వారా పురోగమించుటకు గ్రామీణ సహకార సంఘాలు ఏర్పరచుకొని స్వార్థరహితముగా కృషి చేయు నాయకులను ఎన్నుకొనవలెనని వీరుసలహాఇచ్చారు. సహకార సంఘాలద్వారా ప్రతి బీదవారు తమ అవసరాలను తీర్చుకొనే అవకాశముల ఏర్పరచి వారు ఆశించిన ప్రకారము అభివృద్ధిని సాధించుకోవచ్చని శ్రీ లక్ష్మణ్ వివరించారు.

ఈ సమావేశములో ప్రసంగించిన శ్రీపిచ్చిరెడ్డిగారు సహకారోద్యమము ఆయప్రదము కావాలంటే అనధికారులు స్వార్థ రహితులుగా కృషి చేయవలసి ఉంటుందని సూచించారు.

శ్రీ ఆలిమొద్దీన్‌గారు అధికాహారోత్పత్తిని సాధించడములో గ్రామరైతులు ఋతువు సమయాల్లో సాగుబడి చేసుకొని ఎరువులు సహకార సంఘాల ద్వారా పొందుటకు పూనుకోవాలని పండించిన ధాన్యమును సరియగుధరలు లభించడానికి గ్రామాల్లో రైతాంగము సహకార పద్ధతులపైన ధాన్యపు బ్యాంకులు స్థాపించుకొని వాటి ద్వారా లాభపడవలయునని చెప్పారు.

శ్రీ నాగేంద్రరావు మొత్తము ప్రపంచములో ఒకరికి ఒకరు సహకరించుకోవాలి. మొత్తము భారత దేశములో 45 కోట్ల మంది ప్రజలు ఉంటే అందులో 3 లక్షల 45 వేల మంది మాత్రమే సహకారసంఘాలలో సభ్యులుగా యున్నారనిచెప్పారు. సహకార సంఘాలద్వారా చిన్న చిన్న వ్యవసాయ దారులు సమష్టి క్షేత్రాలను ఎక్కువగా స్థాపించుకొని ఆర్థిక జాని సత్వమును తొలగించుకొనుటకు పూనుకోవాలని సలహా ఇచ్చారు.

సూర్యుని అంతర్భాగం

జర్మన్ శాస్త్రజ్ఞుని పరిశోధన

జ్యూలిచ్, నవం 16

జర్మనీలో ప్లాస్మా పరిశోధనకు జర్గుతున్న కృషిని వివరించే ప్రదర్శనను ఒకటి ఈమధ్యను జర్నలిస్టులకు, ఇతరులకు చూపారు. ఈ పరిశోధనచేస్తున్నది ఆచార్య విల్ హెల్మ్ ఫర్స్. జ్యూలిచ్‌లోని పరమాణుశక్తి పరిశోధక కేంద్రంలో ప్లాస్మా ఫిజిక్స్ విభాగానికి ఆయన అధిపతి.

ప్లాస్మా అనేది ఒక పదార్థం. అది భూమిమీద కనిపించే మామూలు పదార్థాలవలె ద్రవంగాను, ఘన రూపములోనూ, వాయువుగాను గోచరించదు. ఇది భూమిమీద కానరాదు. అంతరిక్షంలో వుంది. అంతరిక్షంలోని పదార్థం యావత్తు సూటికి 99 వంతులు ఈ ప్లాస్మా దశలో వుంది.

ఉదజని మాగ్నెటిక్ ఫీల్డులో కరిగించడంద్వారా ప్లాస్మాను ఉత్పత్తిచేసే పద్ధతిని డాక్టర్ ఫర్స్ కనుగొన్నారు. దీనివల్ల కొన్నిలక్షల సెంటిగ్రేడ్ల వేడి ఉత్పత్తి అయింది. సూర్యుని అంతర్భాగంలోని వేడికి ఇది ఉదాహరణ మాత్రమే. శాస్త్రీయ పరిశోధనలవల్ల ఉద్భవించే ఈ వేడి, సూర్యునిలోవుండే వేడితో పోల్చినప్పుడు స్వల్పాతి స్వల్పమట. ప్లాస్మా ఉత్పత్తి మాత్రమే కాక, భవిష్యత్తులో దాని ఉపయోగ పద్ధతులను గురించి ఇక్కడ పరిశోధనలు జరుగుతున్నాయి. అమెరికా రష్యాలలో కూడా ఉదజని నుంచి ప్లాస్మా ఉత్పత్తి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇది ఫలించినప్పుడు,- పరమాణువుల సంయోగాన్ని అదుపులో వుంచి తద్వారా శక్తిని ఉత్పత్తి చేయడం, ప్లాస్మా చోదక శక్తిద్వారా అంతరిక్ష యానాలు కంట్రోలు చేయడము ధార్మిక లక్షణాలు కోల్పోకుండానే ఉష్ణాన్ని సరాసరిని చోదక శక్తిగా మార్పు చేయడం సంభవమని డాక్టర్ ఫర్స్ భావిస్తున్నారు.

జ్యూలిచ్ పరిశోధక సంస్థవారు పెద్ద పరిశోధక శాలద్వారా గతంలోకంటె పదిరెట్లు వెచ్చగా ప్లాస్మా ఉత్పత్తికి ప్రయత్నిస్తున్నారు. జర్మన్ శాస్త్రజ్ఞులు ఇది సాధించగలిగినా నాడు, ప్లాస్మాను వ్యాపారరీత్యా వినియోగించడానికి కూడా అవకాశాలు లభించగలవు.

భువనగిరి పట్టణమునకు మంచి నీటి సరఫరా

రాష్ట్ర మున్సిపల్ వ్యవహారాల మంత్రికి పురపాలక సంఘము విజ్ఞప్తి

భువనగిరి, నవం 16

హైదరాబాదు నగరమునకు అతి సమీపములో 25 వేల జనాభా కలిగియున్న ఈ పట్టణ ముఖ్య అవసరము మంచినీటి సప్లయి స్కీము ఒకటి పురపాలక సంఘము ఆర్థిక ఇబ్బందులవలన ఈ స్కీమును చేపట్టనందువలన ప్రజలకు బావులనుండి బాగులకు మంచి నీరు లభించక డయ తదితర అంటువ్యాధులకు గురి అగుచున్నారు.

ఈ అంశాన్ని గురించి 20 సంవత్సరముల క్రిందట మాజీ ప్రభుత్వము మంచినీటి సప్లయి గురించి తొమ్మిది లక్షలు గ్రాంటు మూడు లక్షలు దీర్ఘకాలిక అప్పు పద్ధతిన మంజూరు ఇచ్చి ఉండిరి గత పురపాలక కమిటీ వారి అశ్రద్ధవలన ఆ స్కీము నిర్వహింపబడలేదు.

పై కారణములు దృష్టియందుంచుకొని ప్రభుత్వము వారు రెండవ పంచవర్ష ప్రణాళికలో నీటిసరఫరా స్కీము యొక్క ఎస్టిమేట్ తొమ్మిది లక్షల డెబ్బదివేలుగా నిర్ణయించి కేంద్ర ప్రభుత్వ గ్రాంటు కొరకు స్టేటు ప్రభుత్వముచే ప్రతిపాదించగా కేంద్ర ప్రభుత్వము సమ్మతించనందున రెండవ ప్రణాళికలో చేర్చబడలేదు. తర్వాత స్టేట్ ప్రభుత్వము వారు తిరిగి అంచనా వేసి. తొమ్మిది లక్షల నలుబది వేల వ్యయం కాగలదని నిర్ణయించిరి అట్టి డబ్బు 28 సంవత్సరములలో కిస్తుల ప్రకారం చెల్లించుచూ ప్రతి సంవత్సరము 30వేలు మెయింటినెన్సు కింద ఖర్చుచేయగలరాయని ప్రభుత్వము ఈ పురపాలక సంఘమును అడిగినది, అట్టి ప్రతిపాదనను పురపాలక సంఘము ఏకగ్రీవముగా ఆమోదించినది. దీని ఆమోదముపై మూడవ ప్రణాళికలో చేర్చుకొనుటకు హామీఇవ్వగా నీటిసరఫరా స్కీము గురించి బావుల తర్వ్వకాలకు రు.1.40,00 ఖర్చుచేసి మంచి నీటి బావుల త్రవ్వించగా సత్ఫలితాలు తేలినవి. ఇది మూడవ ప్రణాళికలో కూడ చేర్చబడలేదు. మూడవ ప్రణాళికలోగల నీటి స్కీమ్ నుండి యితర నిధులనుండి, ఈ పథకం ఫలవంతమగునట్లు చేయవలసిందని కోరుతూ పురపాలక సంఘం వారు మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారికిఈమధ్యన వినతి పత్రాన్ని సమర్పించారు.

మంత్రిగారు వినతి పత్రానికి సమాధానమిస్తూ ప్రతి మున్సిపాలిటీస్వయంపోషకం కావలయునని ఆదాయమును పెంపొందించుకొనవలెనని అట్టి ఆదాయముతో సంఘము కోరుతున్న మొత్తాన్ని ఎటులనైనా సాధిస్తానని చెప్పారు.

సదాశివపేట పంచాయత్ సమితిలో

సదాశివపేట, నవంబరు 16

అక్టోబరు మాసములో పంచాయత్ సమితిలో ఈ క్రింది గ్రామములలో గ్రామసభలు జరుపబడినవి ఈ సమావేశములకు సమితి విస్తరణాధికారులు మరియు బి. డి. ఓ. గారు హాజరయినారు.

(1) కోనాపురంలో 10-10 63 నాడు, (2 గొల్లపల్లిలో 11-10-63 నాడు, (3) ఆరూరులో 13-10-63 నాడు, [4] పెద్దగోపారములో 13-10-63 నాడు, (5) గార్కుర్తిలో 17-10-63 నాడు, (6) కొత్తలాపురములో 26-10-63 నాడు, (7) కల్లపల్లిలో 29-10-63 నాడు సభలు జరిగినవి.

ఈసభలందు పంచాయతీల కార్యకలాపములు సమీక్షించబడినవి మరియు ప్రజల ఇబ్బందుల గురించి చర్చ జరిగినది.

పాదునగర పురపాలక సంఘం చైర్మన్‌పై అవిశ్వాస తీర్మాన ఓటమి

షాద్‌నగర్, నవంబరు 16

షాద్‌నగరు పురపాలక సంఘము చైర్మన్ ఏ. రాచప్పగారిపై పెట్టిన అవిశ్వాస తీర్మానము మహబూబ్ నగరు జిల్లాకలెక్టరుగారి ఆదేశానుసారము పాదునగరు తహశీల్ దారుగారిచే తేది 7-11-63న పురపాలక సంఘ సమావేశములో చర్చకు ఏర్పాటు చేయబడగా 15 మెంబర్లకు బదులు నలుగురు మాత్రము ఆ సమావేశమునకు హాజరు అయినందున అట్టి అవిశ్వాస తీర్మానము వీగి పోయినది.

ఇత్తెహాదుల్ సంస్థకు ముఖ్యమంత్రి హెచ్చరిక

హైదరాబాద్, నవం 16

మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమిన్ వారి మతవిద్వేషాలను రెచ్చగొట్టకుండా ఉదిత్తపరస్థితులుకల్పించకుండా ప్రవర్తించాలని ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి హెచ్చరించారు.

ఈవేళ శాసనసభవద్దకు సాలాఉద్దిన్ ఒవైసీ నాయకత్వాన ముస్లిం ప్రదర్శకుల ఊరేగింపుఒకటివచ్చి తన కూ సభాపతికీ మెమోరాండాలుఅందజేసిన విషయాన్ని గవర్నరు ప్రసంగముపై చర్చకు జవాబిస్తున్నప్పుడు ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ముస్లింల ఊరేగింపును పోలీసులు ఫలక్‌నుమా దూరములోనే ఆపివేశారు.

ముస్లిం ఉపన్యాసకులు ఎలా ప్రసంగిస్తూంటారో తమకు తెలుసుననీ అనవసరముగా ఉద్రేకాలురేపి ప్రభుత్వాన్ని ఇబ్బందిపెట్టడంతగదనీ ముఖ్యమంత్రి ఇత్తెహాదుల్ సంస్థవారిని ఈ సందర్భంగా హెచ్చరించారు. ముస్లిముల నిరుద్యోగాన్నిగురించి మసీదులు కూలగొడుతున్నట్లు మెమోరాండములోఉన్న ఫిర్యాదు విషయంగురించి ప్రభుత్వం పరిశీలిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

విద్యార్థుల ప్రవర్తనకు ప్రసక్తి

రాష్ట్రంలో విద్యార్థులు ఇతర రాష్ట్రాలతో పోల్చిచూస్తే చాలా క్రమశిక్షణతో ప్రవర్తిస్తున్నారనే చెప్పాలని ఈ వేళ శాసనమండలిలో గవర్నరు ప్రసంగముపై చర్చకుజవాబిస్తూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రస్తావించారు.

4 కోట్ల 22 లక్షల మేరకు అదనపు డిమాండ్లు

శాసనసభలో ఆర్థిక మంత్రి ప్రతిపాదన

హైదరాబాద్, నవం 16

రాష్ట్రశాసనసభలో ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి 1963- 64 సంవత్సరానికి ఖర్చుపద్దుల క్రింద రు. 42223500 మేరకు అదనపు డిమాండ్లను ప్రవేశపెట్టారు.

ఈ మొత్తం డిమాండ్లలో రు. 26854500 కెన్యూఖాతాక్రింద మరో రు. 15369000 యితర ఖర్చుల క్రింద ఉద్దేశించబడ్డాయి. 9 23 లక్షల మొత్తం తాతా ఇంజనీరింగ్ లోకోమోటివ్ కంపెనీలో ప్రభుత్వం పెట్టిన అదనపు పెట్టుబడులకు సంబంధించి డిమాండు చేయబడింది. పంచాయతి సమితుల పైలట్ పథకాలకోసం 21.7 లక్షలు, నగరంలో ఏర్పాటైన పారదర్శక శిక్షణ సంస్థ కోసం రు. 95 వేలు డిమాండు చేసిన పద్దుల్లో ఉన్నాయి.

ముడి ఇనుము, అభ్రకం ఎగుమతులు

హైదరాబాద్, నవంబరు 16

1962-63వ సంవత్సరంలో 497451 టన్నుల ముడి ఇనుమును 12019.46 టన్నుల అభ్రకాన్ని ఆంధ్రప్రదేశ్ ఎగుమతి చేసింది.

ఈ ఎగుమతులపైవరుసగా రు.5.80 లక్షలు రు. 174387 రాయల్టి లభించింది.

ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచారక మండలి

గుంటూర్, నవం 14

ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచారక మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ చావలి కోటేశ్వరరావు ఇట్లు హర్షిస్తున్నారు:-

ప్రదేశ్ హిందీ ప్రచారక మండలి, కృష్ణ, గుంటూరు, హైదరాబాదు జిల్లా మండల ప్రతినిధులు అక్టోబరు చివర వారంలో విద్యాశాఖ కార్యదర్శి శ్రీ యల్. యన్. గుప్తగారిని డి.పి.ఐ. శ్రీ బుల్లయ్య గారినిదర్శించి సెకండరీ, హయ్యర్ సెకండరీ స్కూళ్ళలో హిందీ బోధన మరియు హిందీఉపాధ్యాయుల దీనీయ పరిస్థితులను గురించి వినతి పత్రములు సమర్పించిరి.

వారు ఆ వినతి పత్రములలో ప్రస్తుత స్కూళ్ళలో హిందీ బోధనకు రెండు విరియగ్గుమాత్రమే కేటాయించబడినవనియు, వాటిని రెండు నుండి ఐదుగా మార్చవలయుననియు మనవి చేసుకొనిరి. హైస్కూళ్ళలో పనిచేయు హిందీ పండితులకు ఫస్టుగ్రేడు వేతన క్రమము, హైయ్యర్ సెకండరీ స్కూళ్ళలో పనిచేయు హిందీ పండితులకు పై వేతన క్రమముతోపాటు రు.15-00 ప్రత్యేక అలవెన్సు వారు హయ్యరు ఫారములలో పనిచేయు గంటలతో సంబంధం లేకుండా వారివారి యోగ్యతలననుసరించి యిప్పించవలసినదిగాను ప్రార్థించిరి.

ఇటీవల రాష్ట్రార్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి కమలా సర్కస్‌ను సందర్శించినప్పుడు సదస్యులను ఉద్దేశించి ప్రసంగిస్తున్నప్పటి దృశ్యం. ప్రక్కనడిచ్చారు కమలాసర్కస్ మేనేజరు శ్రీ శహానీ,

కమలా సర్కస్‌కు వినోదపన్ను మినహాయింపు

ప్రభుత్వం పరిశీలించగలదని రాష్ట్రార్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వెల్లడి

హైదరాబాద్, నవం 16

సర్కస్, నాటకం, తదితర కళలకూ, కళాకారులకూ రాష్ట్రప్రభుత్వం సకల సౌకర్యాలు సమకూర్చి తగు ప్రోత్సాహము ఇవ్వనున్నట్లు ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు.

ఇటీవల కమలాసర్కస్ మేనేజరు శ్రీ కె.కె. శహానీ ఇచ్చిన స్వాగతోపన్యాసానికి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సమాధానమిస్తూ ప్రస్తుత విధిచేడినట్టి వినోదపన్ను సమస్యను ప్రభుత్వం పరిశీలించగలదని సర్కస్ అధికారులకు హామీ ఇచ్చారు.

కమలా సర్కస్ ప్రొప్రైయిటరు ప్రొఫెసరు కె. దామోదరన్ అతిథులకు స్వాగతం చెప్పారు. ఈ సందర్భములో ప్రత్యేక కార్యక్రమము నిర్వహించబడినది. జంట నగరాలలోని ప్రముఖులు ఈ ఉత్సవానికి హాజరయినారు.

మంత్రి,- అతిథులకు శ్రీ శహానీ స్వాగతం చెప్పుతూ దేశంలో సర్కస్ పరిక్రమ గతంలో బ్రహ్మాండమైన అభివృద్ధి చెందినదన్నారు. అయితే ఆ సంస్థలు ఎక్కడికి తరలి వెళ్ళినాఅశనిపాతం లాంటి వినోదపన్నుతోసహా రకరకాల పన్నులు వాటిపై విధించడంమూలాన తదితరకారణాలవల్లా అవి కాలదోషం పట్టాయనీ శ్రీ శహానీ తెలిపారు.

సంగీత సమ్మేళనాలు, నాటకాలు తత్సంబంధమైన వాటిపై ప్రభుత్వము వినోదపు పన్ను మినహాయిస్తున్నదనీ, అలాగే సర్కస్ కళకు కూడా మినహాయింపు వర్తించాలనీ శ్రీ శహానీ పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన పట్టణాలలో ఈ సర్కస్ ప్రదర్శనలకు విశాలమైనస్థలం అభ్యంతరకరమే లేదనీ తత్సౌకర్యం కలిగించాలనీ ఆయన అన్నారు.

సర్కస్‌కళను విదేశ ప్రభుత్వాలు ముఖ్యంగా అమెరికా-రష్యా ప్రోత్సాహము ఇస్తున్నాయనీ, పెక్కు సౌకర్యాలు కలిగిస్తున్నాయనీ తద్విధముగానే భారతప్రభుత్వం పూనుకోవాలనీ ఆయన కోరారు.

నిజామాబాద్ మున్సిపాల్టీ అధ్యక్షునిపై అవిశ్వాస తీర్మానం చెల్లదు

కలెక్టర్ తీర్పు

(గోలకొండపత్రికవిలేఖరి)

నిజామాబాదు, నవం 16

నిజామాబాదు మున్సిపాల్టీ అధ్యక్షులు శ్రీ కె.వి. గంగాధర్‌పైన 15 మంది సంతకములతో కలెక్టరుకు పెట్టుకొన్న దరఖాస్తును కలెక్టరు పరిశీలించి ఈనెల 13 వ తేదీన మెజార్టీ లేదనీ తమ తీర్పులో పేర్కొన్నారు. మున్సిపాల్టీలో మొత్తం సభ్యులసంఖ్య 34గురనీ కావున అందులో మెజార్టీ సభ్యుల సంతకాలులేవని ఇచ్చిన అవిశ్వాస తీర్మానం చెల్లనేరదని తీర్పుఇచ్చినట్లు తెల్సినది. మున్సిపాల్టీలో 34 మంది సభ్యులలో అరుగురు పన్నులు సమయంలో కట్టలేదని కలెక్టరు రద్దు చేసిన విషయం పాఠకులకు తెలిసినది.

రష్యాలో ప్రొఫెసర్ అరెస్టుపై అమెరికా ఆందోళన

వెంటనే విడుదల చేయాలని కెన్నడీ డిమాండ్

వాషింగ్‌టన్, నవం 16

రష్యాలో ప్రొఫెసర్ ఫ్రెడ్ బర్గ్రాన్‌నునిర్బంధించడం "అన్యాయమూ, అసాంఘికమూ" అని అమెరికా అధ్యక్షుడు కెన్నడీ విలేఖరులగోష్ఠిలో వెల్లడించారు.

"యేల్" ప్రొఫెసరైన బర్గ్రాన్ గురించి మాట్లాడుతూ, ఎట్టి రహస్య సమాచార సేకరణకు ఆయన ఉద్దేశించి ఉండలేదని కెన్నడీ చెప్పారు. అమెరికా ప్రభుత్వం ఈఅరెస్టు విషయమై తీవ్రాందోళన చెందుతున్నదని అమెరికాకు తెలియజేయకుండానే ఆ ప్రొఫెసర్‌ను పెక్కురోజులు నిర్బంధంలో ఉంచడమే కాక, సోవియట్ యూనియన్‌లోని అమెరికా అధికారులు సైతం ఆయన్ని చూడడానికి అవకాశం కల్పించబడలేదని కెన్నడీ చెప్పారు.

రష్యా, అమెరికాలమధ్య సాంస్కృతిక, శాస్త్రీయ సంబంధాలు చెలరేగుతున్నాయని అట్టి కార్యక్రమాలు కొనసాగాలంటే ఆయనను త్వరలో విడుదల చేయడం అత్యవసరమని కెన్నడీ అన్నారు.

ఇతర దేశాలతో శాంతియుతంగా సహజీవనాభిలాషను పెకింగ్ ప్రభుత్వం సూచిస్తే చైనాపట్లగల తన విధానాలను అమెరికా పునః పరిశీలించగలదని ఆయన అన్నారు.

ఎరచైనా అనుసరిస్తున్న విధానాదృష్ట్యా, ఆదేశంతో వ్యాపారంచేయాలని తాము భావించడంలేదని ఆయన ఒక ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.

నేటి చైనాలో శోచనీయ స్థితి

రాజకీయంగా అనుకూలముగా వున్న వర్గాలకే ఉన్నత విద్యా సౌకర్యాలు

న్యూఢిల్లీ, నవం 16

చైనా ప్రభుత్వం ఇప్పుడు మేధావి వర్గాల తిరుగుబాటు ఎదుర్కొంటోంది.

ఈ ప్రమాదాన్ని తట్టుకునేందుకు వీలుగా, చైనాలో మేధావి వర్గాలని చెప్పుకుంటున్న కుటుంబాల నుంచి వచ్చిన యువతీ యువకులకు ఉన్నత విద్యాభ్యాసానికి అనుమతి నిరాకరించబడుతోంది. ఉదాహరణకు, తన తల్లిదండ్రులు హాంగ్‌కాంగ్‌లో నివసిస్తున్నారన్న కారణంతో ఒక ప్రతిభావంతుడైన విద్యార్థికి చైనాలో ఒక విశ్వవిద్యాలయంలో ప్రవేశం నిరాకరించారు.

దీని ఫలితం, చైనాలో పట్టభద్రుల సంఖ్య తగ్గిపోతోంది. రాజకీయంగా ప్రభుత్వానికి అనుకూలముగావుండే కుటుంబాల నుంచి వచ్చిన వారికే ఉన్న విద్యా సౌకర్యాలు లభిస్తున్నాయి. అంతేకాని, విద్యార్థుల తెలివితేటలు, ప్రతిభా పుత్పత్తులతో ప్రమేయం లేనేలేదు.

వసంతకుసుమాకరము
అతిమూత్రము,మధుమేహమునివారించిమంచి బలమునిచ్చును
సిద్ధమకరధ్వజము
రక్తపుష్టినరములుపటుత్వము బలము సంతోషము కలిగించును.
స్వర్ణక్రవ్యాదరసము
అగ్నిమాంద్యము అజీర్తి పోగొట్టును.
శాస్త్రీయమైన ఆయుర్వేద దోషధములు లభించును
శ్రీభుజంగరాజైవద్యశాల
తాళ్లరేవు(పోస్టు)తూర్పుగోదావరిజిల్లా.

ది హైద్రాబాద్ క్రికెట్ అసోసియేషన్

ఫతేమైదాన్, హైదరాబాద్

ఎమ్. సి. సి. మరియు సౌత్ జోన్లమధ్య

1964 జనవరి 6, 7 మరియు 8 వ తేదీలలో ఆటల పోటీలు జరుగును. గతంలోవలె పశ్చిమ దిశయందలి గేలరీలో ఎడుటి భాగమున 10 అడుగుల ప్లాట్లు లీజుకు యివ్వబడును. ప్రతి ప్లాటుకు లీజు మొత్తము రు. 1000 (ఒక వెయ్యి) మాత్రమే. దరఖాస్తులు స్వీకరించుటకు చివరి తేది 20-11-63 వివరములకు ఫతేమైదాన్‌లోని అసోసియేషన్ ఆఫీసుతో పని రోజులలో ఉదయం 9 గంటలనుండి 11 గం॥ సాయంత్రం 5-30 నుండి 7-30 గంటల మధ్య సంప్రదించండి. కాంటీన్లు నడుపుటకు, సైకిల్ స్టాండులు నిర్వహించుటకుకూడా దరఖాస్తులు కోరబడుచున్నవి.

గౌరవ కార్యదర్శి
హైద్రాబాద్ క్రికెట్ అసోసియేషన్

సెంట్రల్ రైల్వే

సికిం॥దాబాదు-కాజీపేట ప్యాచ్ డబ్లింగ్

టెండర్ నోటీసు (రెండవ పిలుపు)

కాజీపేట:

టైప్ I (మాడిఫైడ్)	35 యూనిట్లు		ఆర్. బి. టైప్ క్వార్టర్ల నిర్మాణం
I	27 యూనిట్లు		
టైపు II	16 యూనిట్లు		

ప్రతి టెండర్ ఖరీదు రు: 2/-

పైన పనులకు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (డబ్లింగ్) కార్యాలయం సెంట్రల్ రైల్వే, సికింద్రాబాదునుండి 19-11-63 వరకు పొందవచ్చును. టెండర్లు పై వారి కార్యాలయమునకు 20-11-63 మధ్యాహ్నం 13 గం. లోపు అందజేయవలెను.

జాతీయ దేశపటముల పుస్తకములు

విభాగము	పేరు		వెల రు. న.పై.
	జనాభాను సూచించు దేశపటములు		
పిఎస్ఎఎ. 1	కలకత్తా పటము నెం.	118	3-20
.. 2	మద్రాసు	121	2-90
.. 3	హైద్రాబాదు	120	2-75
.. 4	భూపాల్	116	2-40
.. 5	ఢిల్లీ	110	2-50
.. 6	తిరుచనాపురం.. ..	122	3-25
.. 7	బొంబాయి	119	2-15
.. 8	నాగపూర్	117	2-00
.. 9	జైపూర్	113	1-90
.. 10	రాజ్‌కోట్	112	3-50
	భౌతిక దేశపటం		
పిఎస్ఎఎ. 11	కలకత్తా పటము నెం.	33	4-00
	పరిపాలనా సూచక పటము		
పిఎస్ఎఎ. 12	పార్లమెంటరీ నియోజక వర్గముల మ్యాపు పటము నెం.	24	1-70

కాపీలు ఈ క్రింది వారి వద్ద లభించును;

(1) మేనేజర్ ఆఫ్ పబ్లికేషన్స్, సివిల్ లైన్స్ ఢిల్లీ-6.
(2) డైరెక్టర్ నేషనల్ అట్లాస్ ఆర్గనైజేషన్ 1 లోయర్ సర్క్యులర్ రోడ్ 3వ అంతస్తు కలకత్తా-20.
(3) మ్యాప్ సేల్స్ ఆఫీస్ ఆఫ్ సర్వే ఆఫ్ ఇండియా జనపథ్ డ్యారక్స్ 'ఎ' 1 వ అంతస్తు న్యూఢిల్లీ-1.

జారీచేసిన వారు: మినిస్ట్రీ ఆఫ్ సైంటిఫిక్ రిసెర్చ్ అండ్ కల్చురల్ ఎఫైయర్స్ న్యూఢిల్లీ

డి. ఎ. 63/185

టెండర్ నోటీసు

దిగువ పనులకు విడిగా 5-12-1963 సా॥ 5-00 గం॥ వరకు అందునట్లుగా సీల్డు కవర్లలో టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్. విజయవాడ-డోర్నకల్ డబ్లింగ్, సెంట్రల్ రైల్వేచే కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని పేరు	ప్రదేశం	అంచనాఖరీదు రు.	చెల్లించవలసిన డిపాజిట్ రు.
(1)	లెట్రిన్, కోస్టుయార్డు లేకుండా టైప్ I (మాడిఫయిడ్) క్వార్టర్ల - 28 యూనిట్ల నిర్మాణం.	మధిర యార్డు	74,000/-	1,860/-

షెడ్యూళ్లు కలిగియున్న టెండరు ఫారమును ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్, విజయవాడ-డోర్నకల్ డబ్లింగ్ సెంట్రల్ రైల్వే, డోర్నకల్ నందు పై పనులకు విడిగా ప్రతిసెట్టుకు రు.2/- చెల్లించి పోస్టుద్వారా 27-11-1963 వరకు వ్యక్తిగతంగా 2-12-1963 వరకు పొందవచ్చును. ఈ పైకం వాపసు యివ్వబడదు.

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

17-11-1963ఆదివారమునుంచి 24-11-1963 శనివారమువరకు

గ్రహగతి: మిధునములో రాహువు-వృశ్చికములో రవి, బుధ, కుజ, శుక్రులు-ధనుస్సులో కేతువు-మకరములో శని-మీనములో గురుడు-వృశ్చిక, ధను,కర్కకరములలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1పాదము

ఈవారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. సౌఖ్యము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని వైరము, కలహము, ద్విగుణీకృతభీతి, అనారోగ్యము, దుఃఖము సంప్రాప్తమవుతవి. 21, 22, 23 తేదీలు మంచివి. అశ్విని - నూతన వ్యాపార ప్రయత్నము. 19 బంధు దర్శనము అప్రియవార్తాశ్రవణము. భరణి-యత్న కార్యదీక్ష. 20 ఇష్ట మిత్రగోష్ఠి మనోవైకల్యము. కృత్తిక - యత్నీకృత కార్యసాధనము; 20బంధు దర్శనము చంచల మనస్సు.

వృషభం:

కృత్తిక 2,3,4 పాదములు, రోహిణి మృగశిర 1, 2 పాదములు.

ఈవారము లాభముతో ప్రారంభమయి వ్యాకులత్వముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. కాని అనారోగ్యము, వ్యసనము, కుటుంబ పీడ, హాని, క్లేశము, ద్విగుణీకృత కలహము సంప్రాప్తమౌతవి. 17, 18 తేదీలు మంచివి. రోహిణి - సంగీత సాహిత్యసరసల్లాపములయందుఆసక్తి 21 ఇష్టమిత్ర గోష్ఠి చపలత్వము. మృగశిర-మిత్రజనసల్లాపము. 17 ఇష్ట మిత్రగోష్ఠి అరణ్యవస్తు ప్రాప్తి. 21 బంధు దర్శనము దేవతాభక్తి. 22 ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము.

మిధునం:

మృగశిర 3, 4 పాదములు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదములు.

ఈవారము ధనప్రాప్తితో ప్రారంభమయి వ్యయముతో అంత మౌతుంది. లాభప్రదమైన కాలము. ఆభరణ ప్రాప్తి యుండగలదు. శత్రువులు నశించిపోతారు. కాని క్లేశము, దుఃఖము, ద్విగుణీకృతభీతి,ధననాశము సంప్రాప్తమౌతవి. 22, 23 తేదీలు తప్ప తక్కిన అన్ని రోజులూ మంచివే. ఆర్ద్ర-ఆకస్మిక ధన వ్యయము. 17 బంధు దర్శనము ధన వ్యవహారములో ఆలోచన. 22 బంధు దర్శనము జ్యోతిష విద్యాప్రసంగము ఇష్టమిత్రగోష్ఠి ప్రియవస్త్రధారణ. పునర్వసు-కించిద్ధనలాభము. 18 ఇష్ట మిత్రగోష్ఠి అన్య సహాయాపేక్ష. 22 బంధు దర్శనము నాటకములు సినిమాలు చూచుట. 23 ఇష్టమిత్రగోష్ఠి చిత్ర వస్త్రధారణ.

కర్కాటకం:

పునర్వసు 4 వ పాదము, పుష్యమి, ఆశ్లేష.

ఈవారము నష్టముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. సుఖము ఎడతెగకుండా ఉంటుంది. సంతానయోగ క్షేమములు మేలుగా ఉంటవి. కాని దరిద్రదశ. వైకల్యము, దండుగలు, చిత్తచాంచల్యము, హాని సంప్రాప్తమవుతవి. 17, 18 తేదీలు తప్ప తక్కిన అన్ని రోజులూ మంచివే. పుష్యమి - రాజకీయ వ్యవహార భీతి. 18 బంధు దర్శనము పుణ్యకర్మాచరణ. 23బంధు దర్శనము ధనలాభము. ఇష్ట మిత్ర గోష్ఠి వినోద క్రీడాసక్తి. ఆశ్లేష-రాజకీయ వ్యవహారాటంకము. 19 ఇష్ట మిత్ర గోష్ఠి స్వకార్యాను కూల్యము. 23 బంధు దర్శనము ధనలాభము.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము

ఈ వారము అనారోగ్యముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమగుతుంది. లాభప్రదమైన కాలము. సుఖము ఎడతెగకుండా ఉంటుంది. శుభము ద్విగుణీకృతముగా ఉంటుంది. కాని హాని, శత్రుభీతి, క్లేశము, లోకుల చూపులో మలకనయగుట సంప్రాప్తమౌతవి. 21, 22, 23 తేదీలు మంచివి. మఘ - రాజకీయ వ్యవహార జయము 19 బంధు దర్శనముఅధిక వ్యయము, పుబ్బ - రాజకీయవ్యవహార జయము. 20 ఇష్టమిత్ర గోష్ఠి కలసి వచ్చిన పని చెడుట. ఉత్తర- మిత్రజన సహాయము. 20 బంధుదర్శనము పుణ్యకర్మాచరణ.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు. హస్త, చిత్త, 1,2 పాదములు.

ఈవారములాభముతో ప్రారంభమై నష్టముతోఅంతమవుతుంది. సంపత్ప్రదమైన కాలము. లాభము యెడతెగకుండా ఉంటుంది. సౌఖ్యము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. ఆరోగ్యము మేలుగా ఉంటుంది. కానివిరోధము, హాని, పీడ విడువనివ్యయముసంప్రాప్తమవుతవి. 17, 18 తేదీలు మంచివి. హస్త-స్వాధికారాభివృద్ధి. 21 ఇష్టమిత్రగోష్ఠి శరీరపీడ. చిత్త - స్వప్నజ్ఞాకార్యాలోచనము. 17 ఇష్ట మిత్రగోష్ఠి ఘనకార్య ప్రయత్నము. 21 బంధు దర్శనము నీటికి సంబంధించిన వస్తులాభము. 22 ఇష్టమిత్ర గోష్ఠి యత్నీకృత కార్య సాఫల్యము.

తుల:

చిత్త 3,4 పాదములు, స్వాతి, విశాఖ 1. 2, 3 పాదములు.

ఈవారము వ్యయముతో ప్రారంభమయి అనారోగ్యముతో అంతమవుతుంది. లాభప్రదమయిన కాలము. అదృష్టము కలసివస్తుంది. సౌఖ్యము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని భీతి, దుఃఖము, అనారోగ్యము, విడువని వ్యయము. సంతాపము సంప్రాప్తమౌతవి. 19, 20, 21 తేదీలుమంచివి. స్వాతి-వంచకులయిన మిత్రుల వల్ల మోసము. 17 బంధుదర్శనము ధననిక్కచ్చి. 22 బంధుదర్శనమువర్తకజన స్నేహము. ఇష్టమిత్రగోష్ఠి స్త్రీసల్లాపము. విశాఖ - ఆత్మబంధు వైషమ్యము. 18 ఇష్టమిత్ర గోష్ఠి కార్యాటంకము. 22 బంధు దర్శనము, నాట్యదర్శనము. 23 ఇష్టమిత్రగోష్ఠి కేళీవిలాసము.

వృశ్చికం:

విశాఖ 4 వ పాదము, అనూరాధ, జ్యేష్ఠ.

ఈవారం సుఖముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. ఆరోగ్యప్రదమైన కాలము, సంపద ద్విగుణీకృతముగా ఉంటుంది. కాని స్థానచలనము, భేదము, అపరాధము, నిర్బంధ పరిస్థితి సంప్రాప్తమవుతవి. 21, 22, 23 తేదీలు మంచివి. అనురాధ- ప్రాణమిత్ర వైషమ్యము. 18 బంధు దర్శనము, సుఖభోజనము. 23బంధు దర్శనము, ధనలాభము. ఇష్టమిత్రగోష్ఠి స్వేచ్ఛావిహారము. జ్యేష్ఠ - ధన విషయమై ప్రయత్నము. 19 ఇష్టమిత్రగోష్ఠి శుచియైన వస్త్రధారణ. 23 బంధు దర్శనము ధనలాభము.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ. ఉత్తరాషాఢ 1 పాదము.

ఈవారము వ్యయముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. ఐశ్వర్యప్రదమైన కాలము. కాని అనారోగ్యము, ద్విగుణీకృత వ్యయము, హాని, దృగుణీకృత భీతి, సంతాపము సంప్రాప్తమవుతవి. మూల - మిత్రజన వశ కార్యానుకూలము. 19 బంధు దర్శనము అమితాహార భక్షణము. పూర్వాషాఢ-ఆకస్మిక రాజసన్మానము. 20 ఇష్టమిత్రగోష్ఠి బిద్దకము. ఉత్తరాషాఢ-వ్యాపారాది ఉద్యోగ మూలక ధనలాభము. 20 బంధు దర్శనము భోజనమువల్ల నీరసము.

మకరం:

ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదములు

ఈవారము ప్రమోదముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది. జయప్రదమైన కాలము.సుఖము ఎడతెగకుండా ఉంటుంది. ఆరోగ్యము బాగుంటుంది. సంతోషము ఇనుమడించి యుంటుంది. కాని క్లేశము, ఇనుమడించిన ఆపద సంప్రాప్తమవుతవి. శ్రవణ - నూతన కార్య నిర్మాణము. 21 ఇష్టమిత్ర గోష్ఠి విచిత్ర వస్తు సంపర్శనము. ధనిష్ఠ - ప్రయత్నముతో కార్య సాధనము. 17 ఇష్టమిత్రగోష్ఠి వింత వార్తలను వినుట. 21 బంధు దర్శనము సంఘములో గౌరవము. 22 ఇష్టమిత్ర గోష్ఠి ఉల్లాసము.

కుంభం:

ధనిష్ఠ 3,4 పాదములు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదములు

ఈవారము లాభముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. జయప్రదమైన కాలము. శత్రువులు నశించిపోతారు. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది సుఖము ఎడతెగకుండా ఉంటుంది. కాని ధన నష్టము. శోకము, హాని,అవమానము సంప్రాప్తమవుతవి. 17, 18 తేదీలు మంచివి. శతభిషం - అకారణ శత్రుత్వము, 17 బంధు దర్శనము ధన విషయమై ప్రయత్నము. 22 బంధు దర్శనము ప్రకయ విక్రయ నైపుణ్యము, ఇష్టమిత్రగోష్ఠి శ్వేత వస్తు లాభము. పూర్వాభాద్ర-విచిత్ర వస్తులాభము, 18 ఇష్టమిత్ర గోష్ఠి సాహస కార్యాచరణము. 22 బంధు దర్శనము లాభకారులగు మనుష్యులతో మాట్లాడుట. 23 ఇష్టమిత్ర గోష్ఠి స్త్రీ సౌఖ్యము.

మీనం:

పూర్వాభాద్ర 4వ పాదము, ఉత్తరాభాద్ర, రేవతి.

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. స్త్రీ లాభము ఒనగూడుతుంది. కాని దరిద్ర దశ, త్రిప్పట, కలహం, కార్య విఘ్నము, విడువని వ్యయము సంప్రాప్తమవుతవి. 19, 20, 21 తేదీలు మంచివి. ఉత్తరాభాద్ర - యత్నీకృత కార్యాలస్యము. 18 బంధు దర్శనము రాజజనసల్లాపము. 23 బంధుదర్శనము మాన సోల్లాసము. ఇష్టమిత్రగోష్ఠి కేళీలోలత్వము. రేవతి-క్రయవిక్రయ మూలకధన లాభము. 19 ఇష్టమిత్ర గోష్ఠి ఉత్సాహము. 23 బంధు దర్శనము అన్యస్థల నివాసము.

మరుగుజ్జుల ప్రపంచయాత్ర

ఫ్రాంక్‌ఫర్టు, నవంబరు 16

ఫ్రాంక్‌ఫర్టు బొమ్మల ప్రదర్శనము అతుల మంది బ్రహ్మచారులకు, దశాబ్దాల ఒంటరి జీవితం తర్వాత విమోచన మార్గాన్ని చూపింది. మరుగుజ్జు సుందరాంగి బొమ్మను అందజేసింది.

పశ్చిమ జర్మనీ గృహ యజమానులకు ఆనందాన్ని కలిగించే ఈమరుగుజ్జులను ఇలా బయట పెట్టడానికి 70 సంవత్సరాలు పట్టింది. ఇదిసరైన బొమ్మ కాదని కథలనిపుణులు నిరాకరించారు. యూరపులోని పెక్కు కట్టుకథలలోను పురాణగాథలలోను మరుగుజ్జుల సంగతి వుంది కాని మరుగుజ్జు సుందరాంగుల ప్రస్తావన లేదు. "ఈ సుందరాంగిఎలా వుంటుందని మీరు భావిస్తున్నారు"అని ఒక జర్మనీ పత్రిక తన పాఠకులను ప్రశ్నించింది. వారినుంచి వచ్చిన సమాధానాలలో అనువయినదానిని ఎన్నుకున్నారు. దీనినిబట్టి ఒక నమూనా చేశారు. బొమ్మలఫ్యాక్టరీ యజమాని ఈ సుందరాంగిబొమ్మను సిద్ధంచేశాడు. దీనిబట్టి లక్షల కొలది మట్టిబొమ్మలను సప్లయి చేశాడు.

అసలు ఇలా మరుగుజ్జు బొమ్మను తయారు చేయాలన్న భావన గతశతాబ్ది చివరను తురుంజియా వింగాణి ఫ్యాక్టరీలో కలిగింది. ఈ ఫ్యాక్టరీ యజమానులు ద్వితీయప్రపంచయుద్ధానంతరం పశ్చిమ జర్మనీ వచ్చి లవుటర్ బాసీ అనేపట్టణంలోఫ్యాక్టరీపెట్టారు. దీనికి గిరాకీ హెచ్చింది. కాని పశ్చిమ జర్మనీతోటల యజమానులకుమట్టిమరుగుజ్జు బొమ్మల మీద మోజు అధికము. రకరకాల పోజులలో తగినన్ని మరుగుజ్జులనువీరుతయారుచేయలేకపోయారు. ఈ బొమ్మలు వేలెడుపొడవు మొదలు మూడు అడుగుల యెత్తువరకు రకరకాలుగా సుమారు 150 సైజులలో వున్నాయి. చేపలుపడుతున్నట్టుగాను-పుస్తకం చదువుతున్నట్టుగా, సంగీత వాయిద్యాలు వాయిస్తూన్నట్టుగాను రకరకాలుగా ఆకర్షనీయంగా వుండే ఈ మరుగుజ్జు బొమ్మలు తోటలలోను, కిటికీలలోను పెటుకొనడానికి వీలుగా వుంటాయి. ఈ మరుగుజ్జుల మీద మోజును గురించి రకరకాల వాదోపవాదాలు సాగినవి. వీటన్నింటిని మూఢ నమ్మకాల క్రింద మేధావంతులు జమకట్టగా, పండితులు ఈ మరుగుజ్జుల పూర్వీకులు క్రీడ్‌దివిలో నివసించారని, మినోయిక్ సంస్కృతికి వీరు ఆది పురుషులని, వారేతర్వాత యూరపునకు వలసవచ్చారని రుజువు చేశారు.

పదేళ్ళ కిందట ఈ మరుగుజ్జులు ప్రపంచ యాత్ర ప్రారంభించారు. దక్షిణ ఆఫ్రికాలోను జపానులోను వీని మీద ఆదరణ హెచ్చింది. స్వీడిష్ వారు వీనిని తమ క్రిస్మస్ చెట్టు కింద పెట్టుకుంటారు. కెనడాలో కప్పలు పెంచే తొట్టెలలో ఈ మరుగుజ్జులు చేపలుపడుతున్నట్టుగా అమరుస్తారు. అరేబియాలో కూడా దీని అలంకరణవుంది. ఎర్రని టోపీ గులాబి చెక్కిళ్లు, తెల్లని గడ్డం. నవ్వుముఖంతో వేలకొలది మరుగుజ్జులు ఇప్పుడు ప్రపంచంచుట్టూ సాగిపోతున్నారు. [యు. పి. ఎస్.]

రాష్ట్రజైళ్ళలోగల ఆడ- మగ ఖైదీలు

హైదరాబాద్, నవంబరు 16

1962-63 వరకు ఆంధ్రప్రదేశ్‌లోని 170 జైళ్ళలో 5645 పురుషులు 100 స్త్రీలు ఖైదీలుగా ఉన్నారని న్యాయశాఖ మంత్రి ఒక ప్రశ్నకు నేడు శాసనసభలో సమాధాన మిచ్చారు.

ఈ సంవత్సరం 24556 పురుషులు 808మంది స్త్రీలు జైళ్ళలోకిపచ్చారు. ఈ కాలంలో 24463 పురుషులు 800 స్త్రీలుజైళ్ళనుండివిడుదలచేయబడినారు

రాష్ట్రంలోగల 170 జైళ్ళలో నాల్గు సెంట్రల్ జైళ్లు, రాజమండ్రిలో మహిళలకుగల ప్రత్యేక జైలు కాక హైదరాబాద్ సెంట్రల్ జైలులో మహిళలకు ప్రత్యేకజైలు ఉన్నది.

మల్టి కాంప్లెక్స్

ఇంజక్షను

నరముల బలహీనతకు, అనేక రకములైన విటమినుల లోపమువలన కలుగు బాధలకు,

రామ బాణము, 10 మి.లి. వయలు రు. 3-50 పోస్టేజి రు. 1-25

ఇండియన్ మెడిసిన్ హౌస్

విజయవాడ- 2.

హెచ్. ఎస్. రావల్స్:

మేరె మహబూబ్

(ఈస్ట్‌మన్ కలర్)

సంగీతం: నౌషాద్.

తా: అశోక్‌కుమార్, రాజేంద్రకుమార్, సాధన, నిమ్మి, అమిత, జానీవాకర్.

8వ సంయుక్త వారం

దిల్‌షాద్ హైదరాబాద్ — మినర్వా సికింద్రాబాద్

ఆటలు: 3-00, 6-15, 9-30

దిల్‌షాద్‌లో ఉ॥ 10 నుండి సా॥ 4 గం. వరకు అడ్వాన్సు బుకింగ్. మినర్వాలో ఆటల సమయమున అడ్వాన్సు బుకింగ్.

సాదియా బొరంగాబాద్ — రమేష్ నిజామాబాద్

— దిల్‌షాద్ విడుదల.

సినిమా ఫర్నిచర్ అమ్మకం

అధునాతన పరికరములతో తయారు చేయబడి,ఉపయోగించినప్పటికిని మంచి స్థితిలోవున్న హైక్లాస్ సినిమాఫర్నిచర్ సినిమాలకు మంచి అవకాశం.

సంప్రదించండి

S. V. J's రేడియో అండ్ ఎలక్ట్రికల్స్

ఆలిబ్‌రోడ్, హైదరాబాద్

ఫోన్: 35456

(A. A)

34 వ..... వారం..... రీగల్ 6, మరియు 9-45

లలితా శివజ్యోతి ఫిలిమ్స్ వారి:

లవకుశ

34వ వారం: రాజరాజేశ్వర్ — వరంగల్
7వ వారం: నాగేశ్వర్ — కొత్తగూడెం
6వ వారం: భారత్ — కరీంనగర్
5వ వారం: శ్రీకృష్ణ — సూర్యాపేట
4వ వారం: సిటీటాకీస్ — రాయ్‌పూర్

—ప్రమియర్ విడుదల.

16 వ వారం:

రావల్ ఫిలిమ్స్:

దిల్ హి తో హై

* రాజ్‌కపూర్, నూతన్, ప్రాణ్, నజీర్‌హుసేన్, సలిలాచౌధరీ,

జమ్ అయిద్-హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30 గం.

గుల్జార్-బారంగాబాద్ — లిబర్టీ-నాందేడ్

—శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

103 వ రోజు నడుస్తున్నది

రహత్ మహల్-ముషీరాబాదు, హైద్రాబాదు

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

రవీంద్ర ఆర్ట్ ప్రొడక్షన్స్

అక్షరాధికారం

దర్శకత్వం:
వి. మధుసూదనరావు

సంగీతం:
చలపతిరావు

—వాణి విడుదల.



3 ఆటలు: 2-30, 6-15, 9-30

నేటి రాత్రి — నేటి రాత్రి

ఇంద్రజాల ప్రదర్శనలతో సాహస కృత్యములతో వినోదవంతంగా చిత్రించిన వీరోచిత గాథ

షకీల్ మూవీస్:

ఏక్ థా అలీబాబ

(కొంతభాగం ఈస్ట్‌మన్ కలర్)

తా॥ దారాసింగ్, నిషి, హెలెన్, హీరాలాల్, టైగరు జోగేంద్రసింగ్.

రాయల్ హైద్రాబాదు — కృష్ణా హైద్రాబాద్ — నటరాజ్ సికింద్రాబాద్

నేడు 4ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30 — నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

మరియు సింధ్-తాగూర్ — హబీబ్-నాందేడ్

—శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల

6 వ సంయుక్త వారం:

విక్రం ప్రొడక్షన్స్ (మద్రాస్)

"ప్యార్ కియాతో డర్నా క్యా"



తా: షమ్మీకపూర్, బి. సరోజాదేవి, ప్రాణ్, సుభాషిణి, ఆగ, పృథ్వీరాజ్ కపూర్, ఓంప్రకాష్, హెలెన్, నజీర్‌హుసేన్.

నిర్మాణం: మరియు దర్శకత్వం:
బి. ఎస్. రంగా.

సంగీతం: రవి. — పాటలు: షకీల్.

నౌరంగ్-హైదరాబాద్, ఏర్‌కండిషన్డు — మనోహర్-సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-30, 9-30.

మరియు మోహన్ - బారంగాబాద్ — విజయ- లాతూర్

—ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

కార్యదర్శి కార్యాలయం
హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
తేది 1963 నవంబర్ 16

సప్లిమెంటరీ ఎజెండా

దారుషఫా మున్సిపల్ కార్పొరేషన్ హాలులో 19-11-1963 మంగళవారంనాడు జరుపబడే సర్వసభ్య సమావేశంలో దిగువ ప్రతిపాదనలు కూడా చర్చించబడును.

74. పాత నగరంలోని ప్రతి మున్సిపల్ నియోజకవర్గంలో ఒక పాల కేంద్రం తెరచుటకు ప్రభుత్వాన్ని కోరుటకు మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ జహాంగర్ అలీఖాన్ ప్రతిపాదన.
75. నగరంలో బస్సుల సంఖ్య పెంచుటకు ఆర్. టి. సి. అధికార్లనుకోరుటకై మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ జగదీశ్ ప్రసాద్ ప్రతిపాదన.
76. ప్రతి మున్సిపల్ సర్కిల్‌లో కనీసం ఒక షెల్టర్ నిర్మాణం గురించి మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ జహాంగర్ అలీఖాన్ ప్రతిపాదన.
77. మదీనా బిల్డింగ్ కమాన్‌లో ప్రస్తుతంవున్నట్టి వాటినే కాలిబాటల ప్రక్కన చిన్న డబ్బాల నిర్మాణం గురించి మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ జహాంగర్ అలీఖాన్ ప్రతిపాదన.
78. మోజంజాహి మార్కెట్ క్రాస్‌రోడ్స్‌లోని ఆటోమ్యాటిక్ సిగ్నల్ ఏర్పాటు గురించి మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ దేవేంద్రపురి గోస్వామి ప్రతిపాదన.
79. ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ బోర్డులలో కార్పొరేషన్‌కు ప్రాతినిధ్యం గురించి మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ దేవేంద్రపురి గోస్వామి ప్రతిపాదన.
80. అకౌంట్స్ అండ్ ఆడిట్ సెక్షన్ల విడదీయుటకు 1955 మున్సిపల్ చట్టంలో సవరణ గురించి మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ దేవేంద్రపురి గోస్వామి ప్రతిపాదన.
81. సర్వసభ్య సమావేశంచే తమకు తెలియజేయబడిన విషయముల గరించి ప్రత్యేక కమిటీల సిఫారసుల చేతనముల ప్రవేశపెట్టుట గురించి మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ దేవేంద్రపురి గోస్వామి ప్రతిపాదన.
82. మీర్‌ఆలం జూ గార్డెన్‌లో ప్రవేశ రుసుం 10 న. పై. రద్దుచేయుట గురించి కౌన్సిలర్ శ్రీ సిరాజుద్దీన్ ప్రతిపాదన.
83. ఆహారధాన్యములు, ఉపయోగాత్మకమైన వస్తువుల ధరల కంట్రోలు గురించి కౌన్సిలర్ శ్రీ సిరాజుద్దీన్ ప్రతిపాదన.

(హరిశంకర్)
ఇన్‌ఛార్జి కార్యదర్శి

రాయ్‌చూర్ మున్సిఫ్ కోర్టులో

రాయ్‌చూర్ మున్సిఫ్ శ్రీ ఐ. బసవరాజ్, బి.ఎ. ఎల్.ఎల్.బి. సమక్షంలో

నెం. 188/1 ఆఫ్ 1963

గుంజుపల్లి సంగయ్యశెట్టి అండ్ కంపెని బదర్స్ వాది
గుడిదొడ్డి చిల్కి నంజీవరెడ్డి ప్రతివాది

శ్రీ గుడిదొడ్డి చిల్కి నంజీవరెడ్డి, తండ్రి కొండారెడ్డి కులం: రెడ్డి, వయస్సు: 38 సంవత్సరములు, వృత్తి: వ్యాపారం మరియు వ్యవసాయం; నివాసం: గుడిదొడ్డి, తంగల్ పోస్టు ఆలంపూర్ తాలూకా.

నీవద్దనుండి పైకం రాబట్టుకొనుటకై పైన పేర్కొనబడిన వాది నీమీద దావావేసియున్నాడు కావున మీరు వ్యక్తిగతముగా కాని లేక మీ సూచనలతో వకీలుకాని, కేసుకు సంబంధించిన ప్రశ్నలన్నిటికి సమాధానము చెప్పగలిగి యుండవలెను. లేక అట్టి ప్రశ్నలన్నిటికి సమాధానం చెప్పగలిగిన మరే ఇతర వ్యక్తి అయిన 21-11-63 ఉ॥ 11-0 గం॥ క్లెయిముకు సమాధానం చెప్పుటకు హాజరుకావలెను. ఆ రోజున మీ తరఫునగల డాక్యుమెంట్లన్నియు పంపించవలెను. పైన పేర్కొన్న తేదీన మీరు హాజరుకాని యెడల మీ పరోక్షంలో విచారించి తీర్మానించబడును.

ఇది 28-9-1963వ కోర్టుముద్రతో, నాపంతకంతో జారీచేయబడినది.

బై ఆర్డర్

22-11-63 శుక్రవారం ఉ॥ 10-30 కు
గొప్ప విడుదల

తా: ఎన్. టి. రామారావు, బి. సరోజాదేవి, నాగభూషణం, టి. ఆర్. రాజకుమారి, పద్మనాభం, పుష్పవల్లి, రమణమూర్తి, ఛాయాదేవి.

దర్శకత్వం: రామన్న. సంగీతం: విశ్వనాథం, రామమూర్తి

ప్రభాత్-హైదరాబాద్ మరియు దూర్కుండేయ సరంగల్ మనోహర్-సికింద్రాబాద్ మోహన్ నిజామాబాద్.

—విజయ విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy for the Golkonda Publications Ltd at Golkonda Printing Press, Hyderabad A P.

నేటి రాత్రి

రాజాధిరాజు కథ

సాగర్ ప్యారడైజ్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 3-00, 6-30, 9-30.

శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్
వరంగల్
ప్రభాత్ - నిజామాబాద్
టి. వి. విడుదల.

70,000 ల
మంది చూచారు మీరు కూడా నేడు చూడండి.
ఫిల్మ్స్ అండ్ టెలివిషన్ (62)
ఉస్తాదో కే ఉస్తాద్

తా॥ అశోక్ కుమార్, ప్రదీప్ కుమార్, షకీల, జానీవాకర్, హెలెన్ అన్వర్, షకీలాబాను, షేక్ ముక్తార్.

ప్యాలెస్ అలంకార్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30
మరియు
అశోక్ - నిజామాబాద్
-మ్యూజికల్ ఫిల్మ్స్ విడుదల.

2 వ వారం
నేడు
ఉదయం: 10-40 కి
ప్రత్యేక ఆట:
బి. ఆర్. ఛోప్రాస్:
కానూన్

తా: రాజేంద్రకుమార్, అశోక్ కుమార్, ఓంప్రకాష్, నానాపాల్సీకర్, నంద, మహమూద్.

అద్భుత ఆకర్షణ:
"ధూల్ కా ఫూల్ సిల్వర్ జుబ్లి రిల్‌లో మీ అభిమాన నటులను, దర్శకులను నిర్మాతలను, సంగీత దర్శకులను, ప్లేబ్యాక్ గాయకులను చూడండి.

కసుల్ - హైదరాబాద్

10 వ వారం!
గోకుల్ ప్రొడక్షన్స్:
శ్రీతిరుపతమ్మ కథ (తెలుగు)
తా:— ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి: గమ్మత్తి, రాజసులోచన, సూర్యకాంతం, రమణారెడ్డి.
విజయలక్ష్మి సెలెక్టు
అమీర్‌పేట్ బోల్లారం
ఆటలు:- 2-30, 6-00 9-30
తదుపరి మార్పు:
వెంకటలక్ష్మి. ఖమ్మంమెట్టు
—పూర్ణా పిక్చర్స్ విడుదల.



హైదరాబాద్-ఎ

సోమవారం నవంబరు 18

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం. కార్యక్రమవివరణ 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: చంద్రశేఖరాష్టకం, 6-55 సూక్తిముక్తావళి. 7-00 తె-వా, 7-15 జిమీనాజీ నీ దయ రాదా-భైరవి (రూపకం త్యాగరాజు శంకరాచార్యం-శంకరాభరణం (ఆది) దీక్షితర్ సుధామయి-అమృతవర్షిణి (రూపకం) ముత్తయ్య భాగవతర్ పెరియాళ్వార్ పాశురం- రాగమాలిక (ఆది), 8-00 అం-వా, 8-15 దేశభక్తి గేయాలు: బృందగానం, 8-30 వనజా ఆరాముదన్: వయోలిన్, 9-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే), 12-30 కార్మికుల కార్యక్రమం, (విజయవాడ నుండి రిలే), 1-00 వనజాఆరాముదన్: వయొలిన్, 1-30 లలిత సంగీతం: కె. మల్లికార్జునరావు, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-10 ఉ-వా, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 విజయవిపంచి కదం కార్యక్రమము ప్రజాసన్నాహం రూపకం చైనాలో జీవితం రూపకం, 7-00 తె-వా, 7-15 శ్యామీగీత్, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 గోనగన్నారెడ్డి నాటిక (విజయవాడ నుండి రిలే), 10-30 అం-వా, 10-35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి. జనగణమన.

హైద్రాబాద్-బి

కడప

262.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

(హైదరాబాదు మాతమే)

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-10 వయొలిన్: నిలయవిద్యాంసుడు, 2-00 వాతావరణ సూచన, జి. మీనాక్షి ఎంత నేర్చినా- ఉదయరవిచంద్రిక (ఆది) త్యాగరాజు రామానన్ను-హరికాంభోజి (రూపకం) త్యాగరాజు రంగపుర- బృందావన సారంగ (రూపకం) దీక్షితర్, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-20 గ్రామస్థులకార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 సంగీతకచేరి [విజయవాడనుండిరిలే], 8-30 ఢిల్లీ నుండి రిలే, 9-15 భారత-చైనా భూతం, 9-25 విరామ సంగీతము, 10-35 వాతావరణసూచన ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ

(857.1 మీ 840 కిలోసై)

ఉ॥ 6-30 సుభోదయం, 6-35 ప్రసారవిశేషాలు, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: (హైదరాబాద్ నుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 చతురంగం కదంబకార్యక్రమము, 7-30 టి. కె. జయరామ అయ్యర్: వయొలిన్, 8-00 అం-వా, 8-15 దేశభక్తి గేయాలు, (హైదరాబాద్ నుండి రిలే), 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానం, 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 భారతదేశం: చైనాభూతం, 12-20 లలితసంగీతం, 12-30 కార్మికుల కార్యక్రమము డా॥ ఆర్. వి. ఆర్. చంద్రశేఖరరావు ప్రసంగం, 1-00 టి. కె. జయరామఅయ్యర్: వయొలిన్, 1-30 ఫిల్మ్ సంగీతం, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నేటి విశేషం, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 శ్రీరంగం గోపాలరత్నం ఎస్. సి. హెచ్. కృష్ణమాచార్యులు: వయొలిన్, కొవ్విడి వేణుమంతరావు: మృదంగం అన్నవరపుగోపాలం: ఘటం 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 శ్రీరంగంగోపాలరత్నం 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా, 9-15, భారత్-చైనా భూతం, 9-25 వాద్యబృందం, 9-30 గోనగన్నారెడ్డి నాటిక [అడివి బాపిరాజు నవల నాధారంగా] 10-30 అం-వా, 10-35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

నగరంలో నేడు

సాయంత్రం 5-30 గంటలకు గాంధీభవన్‌లో "రణభేరి" సమర కవితా సంకల్పవాన్ని డా॥ నీలం సంజీవరెడ్డి ఆవిష్కరిస్తారు. ఈ ఉత్సవానికి పరిశ్రమలమంత్రి డా॥ లక్ష్మీనరసయ్య అధ్యక్షత వహిస్తారు. న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రారంభోపన్యాసం చేస్తారు. కార్మిక మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ఉపన్యసిస్తారు. శ్రీ దాశరథి రంగాచారి, శ్రీ అల్లాడి వెంటయ్య కూడా మాట్లాడుతారు.

ప్రకటన

నా భర్తయగు, టి. నారాయణస్వామికి మరియు వారికి తెలియజేయునదేమనగా నీవు నన్ను, నా యిద్దరు పిల్లలను విడిచిపెట్టి నా అత్తమామలు సంపాదించిన ఆస్తిని దుర్వినియోగం చేయతలచియున్నావు. కనుక నా భర్త ఆస్తిని అమ్మచూసే యెడల ఎవరూ కొనకూడదనియు అట్లుకొనే యెడలనే జరుపు చట్టబద్ధమైన చర్యలకు వారే బాధ్యులగుదురు.

ఇట్లు
టి. అమృతమ్మ
నివాసం: క్యాసారం,
మరిర - బాలంపల్లి.
తాలూకా: భువనగిరి.

శాస్త్రీయమైన పాటలతోగల భక్తిరస గాథా చిత్రం.
రూప్ కళా పిక్చర్స్ సమర్పించు:
కణ్ కణ్ మే భగ్‌వాన్

తా॥ అనితాగుహ, మహిపాల్, రామ్‌సింగ్, కృష్ణకుమారి, రాజసేని.
నిర్మాత: మహిపతిషా
సంగీతం: పండిట్ శివరాం
దర్శకత్వం: బాబూభాయ్ మిస్త్రీ
తదుపరి మార్పు:
రాయల్ అలంకార్
హైదరాబాద్ సికింద్రాబాద్
-మహేశ్వరీ పిక్చర్స్ విడుదల.

సెంట్రల్ రైల్వే

నిజామాబాద్ లేక వరంగల్ లేక ఖమ్మంమెట్ స్టేషన్‌లో గుడ్స్ అండ్ పార్సిల్స్ పని నిర్వహణకు టెండర్లు

నిజామాబాదు లేక వరంగల్ లేక ఖమ్మం స్టేషన్లలో కంట్రాక్టర్ల తీసుకొనుటకు రైల్వేచే పిలువబడునట్టి అన్ని విధములైన వివరముల గుడ్స్ మరియు పార్సిళ్ళ నిర్వహణ మరియు నింపుట, ఖాళీచేయు పనుల చేయుటకు 16-12-63 నుండి 3 సంవత్సరములకు కార్మికుల సప్లయికి 2-12-1963 సా॥ 3-00 గం॥ అందునట్లుగా డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ వారిచే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు పరిశీలించుటకు గల నిబంధనలలో టెండర్ నిర్ణీత ఫారం మరియు అగ్రిమెంటు ఫారం పైన పేర్కొనబడిన 3 స్టేషన్లలో ప్రతి వానికి విడిగా డివిజనల్ సూపరింటెండెంటు (కమర్షియల్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాదు నుండి రు. 2/- చెల్లించి 30-11-1963 సా॥ 1-0 గం. వరకు పొందవచ్చును. ఈ పైకము వాపసు యివ్వబడదు.

డివిజనల్ సూపరింటెండెంట్

నవంబర్ 18 నుండి 21 వ తేదీ వరకు
ప్రతి రోజు
ఉ॥ 11-30 కు
ప్రత్యేక ఆటలు:
మంచిమనసుకు మంచి రోజులు
తా: ఎన్. టి. రామారావు, రేలంగి, రాజసులోచన, గిరిజ, సూర్యకాంతం.
కమల్
హైద్రాబాద్

రేపటినుండి గురువారం వరకు
ఉ॥ 10-30 మరియు 2-15 గం.
ప్రత్యేక ఆటలు:
బికారి రాముడు
తా: కాంతారావు, సి. నాగభూషణం, సి. ఎస్. ఆర్, జి. వరలక్ష్మి, రాజసులోచన, మీనాకుమారి.
రాహత్ మహల్
ముషీరాబాద్, హైదరాబాద్.

25 వ వారం!

ఆఖరి వారం
ప్రభాత్ - హైదరాబాద్
ఆటలు: 2-45, 6-00, 9-30.

23-11-63 శనివారం ఉ॥ 11-30కు
విడుదల
సాధనా వారి:
తోబుట్టువులు (తెలుగు)
తా: సావిత్రి, జమున, జగ్గయ్య, శారద, కాంతారావు.
సాగర్ ప్యారడైజ్
హైదరాబాద్ సికింద్రాబాద్
నవంబరి 23 శని, 24 ఆదివారములు 4 ఆటలు:
ఉ॥ 11-30, 2-45, 6-00, 9-30.

టెండర్ నోటీసు

చెర్లపల్లి బ్లాక్ I మరియు II మరియు (మౌలాలిగుట్టవద్ద) చెంగిచెర్ల గ్రామంలోని ఫారెస్టు కంచల నుండి పశుగ్రాసమును కోయుట, రవాణా చేయుట మరియు రాజేంద్రనగర్ క్యాటిల్ బ్రీడింగ్ అండ్ డెయిరీఫారం ఆవరణలో డెలివరీ యిచ్చుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు తీసుకొనుటకు ఆఖరి తేది 30-11-1963 సా॥ 3-0 గం. టెండర్లు దిగువ వారిచేర అడ్రసుచేసి కవరుపైన "టెండర్ ఫర్" అని పేర్కొనవలెను. టెండర్లు 30-11-1963 సా॥ 3-30 గం॥ దిగువ సంతకం చేసిన వారి కార్యాలయంలో తెరువబడును. టెండర్ నిబంధనలు, టెండర్ ఫారములను ఆఫీసు వేళలలో రు. 5-10 న. పైసలు చెల్లించి దిగువ సంతకం చేసిన వారి కార్యాలయం నుండి పొందవచ్చును.

ఎమ్. ఎ. ఖయూమ్
సూపరింటెండెంట్
క్యాటిల్ బ్రీడింగ్ అండ్ డెయిరీఫారం
రాజేంద్రనగర్—హైద్రాబాద్-30

సమరకవితా సంకలనం
"రణభేరి"
ఆవిష్కరణోత్సవము
నవంబరు 17 ఆదివారం సాయంత్రం 5-30 గంటలకు
గాంధీభవన్‌లో
ఆవిష్కర్త: ముఖ్యమంత్రి డా॥ నీలం సంజీవరెడ్డి
అధ్యక్షులు: పరిశ్రమలమంత్రి డా॥ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య
ఉపన్యాసకులు: కార్మికమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి.
సంపాదకులు: శ్రీ దాశరథి రంగాచార్య.
కావ్యగానం మరియు కవిసన్మానం
కృతజ్ఞతలు: మున్సిపల్ కౌన్సిలర్ అల్లాడి వెంటయ్య
చలనచిత్ర ప్రదర్శనము * ఎల్లరు విచ్చేయ ప్రార్థన.
ఇట్లు,
చందానారాయణ శ్రేష్ఠి
సికింద్రాబాదు

అమ్మకమునకు
1. బజార్‌లో గజం: రు. 75/- చొ॥ 1300 చ. గజములు బేరంలేదు.
2. హిమాయత్‌నగర్‌లో చ. గ. రు. 40/- 3 ప్లాట్లు: ప్రతిది 400 మరియు 700 చ. గజముల మధ్యగలదు. బేరంలేదు.
3. రిట్జ్ హోటల్ సమీపమున చ. గ. రు. 35/- చొ॥ సుమారు 524 చ. గజములు బేరంలేదు.
4. రాంనగర్‌లో చ.గ. రు. 10/- చొ॥ 3 ప్లాట్లు.
5. యర్రగడ్డలో చ.గ. రు. 10/- చొ॥ 10 ప్లాట్లు బేరంలేదు.
6. బేగంపేట పబ్లిక్ స్కూల్ సమీపమున మెయిన్‌రోడ్ పైన చ.గ. రు. 15 చొ॥ సుమారు 500 చ. గ.

బిల్డింగుల కొనుకు స్థలం
1. పంజాగుట్టలో చ.గ. రు. 12/- చొ॥ 2500 చ.గ.
2. బేగంపేటలో చ.గ. రు. 10/- చొ॥ 4000 చ.గ.
3. మలక్‌పేటలో చ.గ. రు. 12/- చొ॥ 10,000 చ.గ. బేరంలేదు.
4. బిల్డింగ్‌లో చ.గ. రు. 20/- చొ॥ 8000 చ.గ.

కాలనీలకు తగిన స్థలం ఎకరములలో లభించును
1. అమీర్‌పేటలో-ఎకరం: రు. 20,000 చొప్పున 2 ఎకరములు.
2. సయీదాబాగ్‌లో-ఎకరం: రు. 12,00 చొప్పున 4 ఎకరములు.
3. కార్ నాకా, రీజనల్ రిసర్చ్ లేబరేటరీస్ దగ్గర: ఎకరం రు. 9,000 చొప్పున 7 ఎకరములు.
4. బంజారాహిల్స్ మెయిన్‌రోడ్ మీద: ఎకరం రు. 15,000 చొప్పున.
కొనదలచినవారు సంప్రదించండి:-
సెంట్రల్ ప్రాపర్టీ కార్పొరేషన్
హిమాయత్‌నగర్ పోస్టాఫీసు ఎదుట,
లిబర్టీరోడ్ : హైద్రాబాద్ : ఫోన్ : 35848.
(Kiron)

మేలురకపు చేతిపనుల ప్రదర్శనం
1963 నవంబర్ 17 నుండి 23 వరకు
ఉ॥ 10-00 నుండి 1-00 గం. సా॥ 3-00 నుండి 7-00 గం.
గవర్నమెంట్ హ్యాండీ క్రాఫ్ట్స్ అండ్ కాటేజి ఇండస్ట్రీస్ ఎంపోరియమ్
గన్‌ఫౌండ్రీ, హైద్రాబాద్.
ప్రదర్శించునది అమ్మబడును
ఆలిండియా హ్యాండీక్రాఫ్ట్స్ బోర్డు
ఇ. 63/370

పురజనుల కోర్కెపై పొడిగించబడినది
కమల సర్కస్
నేడు ఆటలు: 10-30, 3-0, 6-30, 9-30
ప్రతిరోజు ఆటలు: 6-30, 9-30
శుక్ర, శని, ఆది ఆటలు: 3-0, 6-30, 9-30



ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ - హైద్రాబాద్-ఆం.ప్ర.
ఆదివారం సా॥ [illegible] ఆటలు [illegible]
సర్క్ [illegible] విద్యార్థులకు
మిల్లు, [illegible]